24 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక


శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 145 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

www.velthuru.com

velthuru Newspaper









## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

తిరువనంతపురం, అక్టోబర్23 ( వెలుతురు): మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

- ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!
- పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు
- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం
- త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను రద్దు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ నిబంధన వల్ల ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్న అనేక మంది ఆశావహులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ నిబంధనను తొలగించాలని తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని వేగంగా అమలులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయనుంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018తో పాటు, మున్సిపల్ చట్టాల్లోనూ అవసరమైన సవరణలు చేయనున్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ను పూర్తిగా తొలగించాలని కేబినెట్ స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందని, మరింత మందికి ప్రజాప్రతినిధులుగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ సవరణలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.




## పెట్టుబడుల లక్ష్యం

# రూ.లక్ష కోట్లు

- లైఫ్ సైన్సెస్ లో 5 లక్షల మందికి ఉపాధి
- 2030 నాటికి కల్పించేలా "రోడ్ మ్యాప్"
- త్వరలోనే అందుబాటులోకి "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ"
- "బయో-డిజిటల్" యుగానికి అనుగుణంగా రెడీ టూ వర్క్ ఫోర్స్
- "ఆస్‌బయోటెక్ 2025" సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ అంటే భవిష్యత్తు... అవకాశాల ఖని

**ఆస్ట్రేలియా వెలుతురు అక్టోబర్ 23:** లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల



పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్



## కాంగ్రెస్ హయాంలోనే

# యువతకు ఉద్యోగాలు

- నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి
- రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:** నీళ్లు..నిధులు.. నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్‌లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు



# ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చింది?



- తినడానికి తిండి లేక ప్రశాంత్ సింగ్ కుటుంబం పేదరికంలో ఉంది
- ధర్మం కోసం 2 వేల గోవులను ఇప్పటి వరకు ప్రశాంత్ సింగ్ కాపాడారు
- కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారా?
- పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా?
- ఇస్లాంలో గోవులను వధించాలని ఎక్కడైనా ఉందా?
- గోవులను తల్లిగా, దైవంగా భావించే సంస్కృతి భారతీయులది
- గోమాతను వధించడమంటే కన్నతల్లిని చంపుకోవడమే
- మా సహనాన్ని పరికితనంగా భావిస్తే ఖబడ్దార్...

గోవులతో రూ.కోట్ల దందా చేస్తుంటే మీరేం చేస్తున్నారు?

గోమాతలను రక్షిస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు వేస్తారా?

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:** గోవులను రక్షించిన ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పడంతోపాటు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటి క్రితం రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల



శంకర్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, జె.సంగప్ప తదితరులతో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గోవులను రక్షిస్తూ కాల్పులకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ (సోనూ సింగ్) ను

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

- 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.
- పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,అక్టోబర్23( వెలుతురు).** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ



వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో

# స్థానిక సంస్థలను బలోపేతం



- పాలనాపరమైన సంస్కరణలు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

**అమరావతి,అక్టోబర్23( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని స్పష్టం చేశారు



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని డిజిపి ఆఫీసు వద్ద అరెస్టు చేయడం దారుణం, దుర్మార్గం....

ఏలేటి మహేశ్వర్ రెడ్డి బిజెపి ఎల్ పి లీడర్

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:** గోరక్షక్ దళ్ కార్యకర్త సోను (ప్రశాంత్)పై తుపాకితో కాల్పులు జరిపి, హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేయమని డిమాండ్ చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని డిజిపి ఆఫీసు వద్ద అరెస్టు చేయడం దారుణం, దుర్మార్గం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే పోలీసులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావును అరెస్టు చేశారు. జుబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో మైనారిటీ ఓట్ల కోసమే కాంగ్రెస్ సర్కార్ బిజెపి నేతలను అరెస్టు చేస్తోంది. ఘటకేసర్ లో నిన్న బుధవారం గోరక్షక్ దళ్ కార్యకర్త సోను (ప్రశాంత్)పై తుపాకితో కాల్పులు జరిపి,

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

- ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



**అమరావతి, అక్టోబర్23 (వెలుతురు):** హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి

# బిజీబిజీగా చంద్రబ్రాబు రెండోరోజు పర్యటన

## అబుదాబిలో పలువురు పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ



**అమరావతి,అక్టోబర్23( వెలుతురు):** రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం

వెలుతురు

## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

తెలిపారు. వారిని మంత్రిగారు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గారు కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు. మంత్రిగారు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే , ఉద్యోగాల నియామక ప్రక్రియలలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్ధ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందువల్లే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీవోల నియామకం, హౌసింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్దతిలో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ %ు% రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్దత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# స్థానిక సంస్థలను బలోపేతం

డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్.. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు.. డీడీవో కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఇక, 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు పవన్ కల్యాణ్ నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందనీ× ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003–04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

# ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎట్లా వచ్చింది?

- మీరు అరెస్ట్ చేయకపోయి ఉంటే వాళ్లకు తగిన శాస్తి చేసేందుకు ప్లాన్ రూపొందించుకున్నం
- తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పి పోలీసులు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి
- ప్రశాంత్ సింగ్ పై దుష్ప్రచారం చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- రేవంత్ సర్కార్ కు డబ్బు లావాదేవీలు, ఢిల్లీ టూర్ తప్ప పాలన పట్టడం లేదంటూ లక్ష్మణ్ మండిపాటు
- కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు గాలికొదిలేశారని విమర్శ

పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సోనూ సింగ్ వైద్యానికి అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, అతనికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయా నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. గోవులను చట్టానికి విరుద్దంగా కబేళాకు తరలిస్తున్నారు. గోవులను రక్షించే ధర్మ కార్యం కోసం నిరంతరం పాటుపడుతున్న ప్రశాంత్ సింగ్ పై ఎంఐఎం పార్టీ గూండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. దుర్మార్గమైన చర్య. ప్రభుత్వం, పోలీసులు చేయాల్సిన పనిని చేతులెత్తేస్తే... ఆ పనిని నెరవేరుస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు చట్టానికి లోబడి గోమాతలను రక్షిస్తుంటే దాడులు చేసి చంపాలని చూస్తున్నారు. గతంలో సంజయ్ అనే వ్యక్తిపై కార్లు పైకి ఎక్కించి చంపాలని చూశారు. గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేస్తే ముస్లిం ఓట్లు పోతాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయి. ఆనాడు బీఆర్ఎస్ పాలనలో ఎంఐఎం గూండాలు గోవులను వధించారు. అడ్డుకున్న వాళ్లపై కాల్పులు జరుపుతున్నరు. దాడులు చేస్తున్నారు. భారతీయులందరూ గోమాతను తల్లిగా, దైవంగా భావించే సంస్కృతి ఉంది. ఇస్లాంలో ఎక్కడైనా గోవులను వధించాలని ఉందా? లేనేలేదు. ఇకనైనా గోవులను మాతగా భావించండి. అట్లా కాకుండా గోవులను వధిస్తే కన్న తల్లిని వధించినట్లే. అయినా చేస్తామంటే మీ విజతకు వదిలేస్తాం. మా సహనానికి ఒక హద్దు ఉంటుంది. పరికితనంగా భావిస్తే ఖబడ్దార్. గోవులను గోశాలకు తరలిస్తామని సీఎం చెప్పడం కాదు... గోవధ చట్టాన్ని అమలు చేసి చేతల్లో చూపాలి. గోవులను రక్షించే వాళ్లను దోషులుగా, దాడులు చేసే వాళ్లను రక్షించడం దుర్మార్గం. దయచేసి మీడియా యాజమాన్యాలు ఇలాంటి దుష్ప్రచారాన్ని ఆపాల్సిన అవసరం ఉంది. ధర్మాన్ని రక్షించాలని కోరుతున్నా. సోనూ సింగ్ (ప్రశాంత్ సింగ్) రూ.5 లక్షలు డిమాండ్ చేశారని చెప్పడం దుర్మార్గం. ఇబ్రహీం వ్యాపారానికి రూ.కోటి నష్టం వాటిల్లిందని చెప్పడం సిగ్గు చేటు. గోవులను వధించడం తప్పని చెప్పకుండా, గన్ ఎక్కడి నుండి వచ్చిందో చెప్పకుండా నిందితుడికి వత్తాసు పలకడం దుర్మార్గం. ఛీ.. ఇదేనా ప్రభుత్వమంటే. హిందువుల మనోభావాలను, హిందూ ధర్మాన్ని హేళన చేస్తే, గోరక్షకులను అవమానిస్తే కేసీఆర్ ఎట్లాంటి గతి పట్టిందో తెలుసుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతకంటే ఘోరమైన పరిస్థితి పడుతుందని తెలుసుకోండి. అందుకే మంత్రులు ఒకరికొకరు కొట్టుకుంటున్నరు. ఇకనైనా గోవులను వధించే వాళ్లను పట్టుకోకుంటే భజరంగ్ దళ్ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చోరు. వాళ్లే పట్టుకుని తగిన గుణపాఠం చెబుతారు. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తే... ఏం చేసే వాళ్లమో మీరే చూస్తారు. అసలు రివాల్వర్ ఎక్కడి నుండి వచ్చింది? పోలీసుల వైఫల్యం కాదా? గోవుల దందా చేసేటోడి వద్ద రివాల్వర్ ఉందంటే పోలీసులు, ప్రభుత్వం అట్లాంటి వాళ్లను ఎట్లా పెంచి పోషిస్తుందో అర్థం చేసుకోవాలి. ఇదే అంశంపై డీజీపీకి వినతి పత్రం అందించేందుకు వెళుతుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గం. ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల దుర్మార్గాలవల్లే గోవధ యధేచ్ఛగా జరుగుతోంది. గోమాతను రక్షించేందుకు ప్రాణాలకు తెగించి కొట్లాడుతున్న భజరంగ్ దళ్ కార్యకర్త కాల్పుల్లో గాయపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నడు. తినడానికి తిండి లేక పేదరికంలో కొట్టు మిట్టాడుతున్న ప్రశాంత్ సింగ్ ధర్మం కోసం పనిచేస్తున్నడు. ఎన్నోసార్లు గోవులు కబేళాకు తరలించకుండా కాపాడారు. అట్లాంటి వ్యక్తిపై డబ్బుల కోసం బెదిరించాడని పోలీసులు చెప్పడం నీచం. కొంచెమైనా సిగ్గుండాలి. తక్షణమే ప్రభుత్వం, డీజీపీ క్షమాపణ చెప్పాలి. ఇకనైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి. పోలీసులు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి తప్పుడు ప్రచారం చేస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నా.

### డాక్టర్ కె.లక్ష్మణ్ ఏమన్నారంటే...

రాష్ట్రంలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా? ఇప్పటికే 500 కు పైగా హత్యలు జరిగాయి. యధేచ్ఛగా గన్ కల్చర్ పెరిగిపోయింది. పోలీసులు కూడా దాడులకు గురవుతున్నారు. హోంశాఖ సీఎం వద్దే ఉంది. రియల్ ఎస్టేట్ గొడవల్లో కాల్పులు, ఎక్కడపడితే అక్కడ కాల్పులు జరుగుతున్నాయి. సీఎంకు ఆర్థిక లావాదేవీలు, ఢిల్లీ యాత్రలు తప్ప పాలన పట్టడం లేదు. రాష్ట్రంలో పాలన పడకేసింది. మంత్రులంతా వివాదాల్లో, విమర్శల్లో కూరుకుపోయారు. శాంతి భద్రతలను గాలికి వదిలేశారు. గోవద నిషేధ చట్టం అమలులో ప్రభుత్వం విఫలమైతే వాల్మీకీ యువకుడైన ప్రశాంత్ సింగ్ గోమాతలను రక్షిస్తే కాల్పులు జరుపుతారా? పోలీసులు చేయాల్సిన పనిని ప్రశాంత్ చేస్తే అతనిపైనే కాల్పులు జరిపి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు.

### పెట్టుబడుల లక్ష్యం

# రూ.లక్ష కోట్లు

ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.

**250 బిలియన్ డాలర్లకు చేర్చేలా....**

భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024–2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్–డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు.

**భారత్ నుంచి హైదరాబాద్ మాత్రమే....**

ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025'లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే "బయో–డిజిటల్" యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు.

**మా నినాదం "ఇన్వెంట్ ఇన్ తెలంగాణ"...**

మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్–అండ్–ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడైనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

**ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి....**

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు "విక్టోరియా%–%తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్" కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని డిజిపి ఆఫీసు వద్ద అరెస్టు చేయడం దారుణం, దుర్మార్గం....

హత్యాయత్నానికి పాల్పడిన దుండగులు మజ్లిస్ వాదులని అందరికీ తెల్సిందే. అదే మజ్లిస్ పార్టీ నేతకు ఇపుడు జుబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తోంది. అందుకే రేవంత్ సర్కార్ ఇపుడు మైనారిటీ ఓట్ల కోసమే గోరక్షక్ దళ్ కార్యకర్త సోనుపై హత్యాయత్నానికి పాల్పడిన మజ్లిస్ కార్యకర్తను అరెస్టు చేయకుండా కాపాడుతోంది. గోరక్షక్ దళ్ కార్యకర్త సోనుపై హత్యాయత్నానికి, రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న గన్ కల్చరుకు బాధ్యత ముమ్మాటికి సీఎం రేవంత్ రెడ్డిదే. మొన్న నిజామాబాదులో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను రౌడీ షీటర్ రియాజ్ దారుణంగా హత్య చేసాడు. గత నెల సెప్టెంబరు 18న రాత్రి నిర్మల్ జిల్లా కుబీర్ పోలీసు స్టేషనులో కానిస్టేబుల్ నారాయణపై అబ్దుల్ కలీమ్ అనే దుండగుడు కత్తితో దాడి చేసి గాయపరిచి పారిపోయాడు. ఇలా హిందూ పోలీసులపై హత్యలు, హత్యాయత్నాలు, గోరక్షక్ దళ్ కార్యకర్తలపై హత్యాయత్నాలు జరుగుతుంటే హోంశాఖను పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వాటాల పంపకాల్లో మునిగితేలితున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యకు కూడా పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదే. రాష్ట్రంలో హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డినా లేక ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ అనే అనుమానం వస్తోంది. మరి ఎందుకని సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించడం లేదు. ఎందుకంటే అందులో వాటాలు రావనేనా రౌడీ షీటర్ రియాజ్ కత్తితో దాడి చేసి అతి దారుణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేస్తే, హోం శాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి ఎందుకని కానిస్టేబుల్ మరణానికి నివాళులు అర్పించలేదు. ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. ఎందుకంటే జూబ్లీహిల్స్ లో మైనారిటీ ఓట్ల కోసమే సీఎం రేవంత్ రెడ్డి కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించలేదు. ఇపుడు గోరక్షక్ దళ్ కార్యకర్త సోనుపై హత్యాయత్నానికి పాల్పడిన మజ్లిస్ కార్యకర్తలను అరెస్టు చేయకుండా ఉపేక్షించడం అంటే మొత్తం లా అండ్ ఆర్డర్ వ్యవస్థను మజ్లిస్ పార్టీకి రేవంత్ సర్కార్ రాసిచ్చినట్టుగా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి లా అండ్ ఆర్డర్ ను పట్టించుకోకుండా వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలపైనే దృష్టి పెట్టారు. మొన్న అటవీ శాఖలో వాటాల పంచాయతీ, దక్కన్ సిమెంట్స్ డైరెక్టరుపై పాయింట్ బ్లాంకులో గన్ పెట్టిన ఓస్డీ సుమంత్ ను పోస్టును తప్పించారు. కానీ, అయనను అరెస్టు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారు.

రిమూవ్ చేసిన అధికారిని అరెస్టు చేయలేకపోయిన దద్దమ్మ సీఎం రేవంత్ రెడ్డి. మొన్న అటవీ శాఖలో వాటాల పంచాయతీ మరచిపోకముందే నేడు ఎక్సయిజ్ శాఖలో సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు మధ్య వాటాల పంచాయతీ తేల్చలేక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ సయ్యద్ అలీ ముర్తజా రజ్వీ తన ఉద్యోగానికే రాజీనామా చేసి స్వచ్ఛంధ పదవీ విరమణ తీసుకున్నారు.

ఈ పరిణమాలను బట్టి స్పష్టమవుతున్నది ఏమిటంటే రేవంత్ రెడ్డి సీఎం కాదు. ఎస్.ఎం.అని అంటే సెటిల్మెంట్ మాస్టర్ అని. గోవధ నిషేధం, గోవుల అక్రమ తరలింపులపై కఠినమైన చట్టాలున్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైంది. గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిని కట్టడి చేయాల్సిన ప్రభుత్వం, అక్రమార్కులను వదిలేస్తూ, గోరక్షణ కోసం పాటుపడుతూ, చట్టాన్ని కాపాడుతున్న వారిపై పోలీసులు తప్పుడు కేసులు పెట్టడం అన్యాయం. కొందరు అక్రమార్కులు మాఫియాగా ఏర్పడి గోవులను అక్రమ రవాణా చేస్తున్నారు. ఇలంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి. ఘటకేసర్ ఘటనలో కాల్పులకు తెడబడిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దుండగులను అరెస్టు చేస్తారా లేదంటే గోరక్షక్ దళ్ కార్యకర్తలు కూడా తమ ప్రాణాలను రక్షించుకోవడానికి ఆయుధాలను చేపట్టమంటారా హోం శాఖ మంత్రి కమ్ ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. తక్షణమే దుండగున్ని అరెస్టు చేయకపోతే ప్రభుత్వంపై బిజెపి నిరసన పోరాటం తీవ్ర స్థాయిలో ఉంటుందని, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు కూడా వెనకాడమని హెచ్చరిస్తున్నాం.

# బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన

చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం ఛైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది. అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.



## మంత్రి తుమ్మల ని మర్యాద పూర్వకంగా కలసిన పసుపు బోర్డ్ సెక్రెటరీ ఎన్. భవానీ శ్రీ.



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**
ఈ సందర్భముగా కొత్తగా ఏర్పాటైన పసుపు బోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమం వివరాలను మంత్రి కి వివరించిన బోర్డు సెక్రెటరీ ఆయిల్ పామ్ లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాలను పరిశీలించాల్సిందిగా సూచించిన మంత్రి తుమ్మల ప్రస్తుతం సాగులో ఉన్న రకాలను బదులుగా అధికంగా కుర్క్ మిన్ ఉన్న రకాలను సాగు చేయించె విధంగా ప్రోత్సహించాలని కోరిన మంత్రి తుమ్మల పసుపు ఉత్పాదకాల మార్కెటింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందిగా సూచించిన మంత్రి తుమ్మల కోత అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలు, పాలిషర్స్ , గ్రైండర్లు లాంటి వాటిని రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలపిన సెక్రెటరీ పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి వారికి 23 లక్షల వరకు రాయితీ కల్పించి, కోత అనంతరం పసుపులో అవసరమయ్యే పనిముట్లను, యంత్రాలను అందిస్తున్నట్లు తెలియచేసిన సెక్రెటరీ రైతులకు ఐపీఎం, పద్ధతుల్లో, ఆర్గానిక్ సర్టిఫికేషన్ లో తోడ్పడుతున్నట్లు తెలపిన సెక్రెటరీ ప్రస్తుతం పసుపును పౌడర్ రూపంలో ఐటీసీ , పతాంజలి వంటి వివిద కంపెనీలు సరఫరా చేస్తున్నట్లు వెల్లడి. తూర్పు , మద్యమ దేశాలకు సరఫరా చేసే ఒక ప్రముఖ కంపెనీ 10 ఎకరాల స్థలంలో ప్రాసెసింగ్ యూనిట్ కూడా నిజామాబాద్ లో స్థాపించడానికి ముందుకు వచ్చిందని మంత్రికి తెలియ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కుర్క్ మిన్ పసుపులో అధికంగా వచ్చే నూతన రకాల సాగు, పురుగు, కలుపు రకాల వినియోగం తగ్గించడం ద్వారా మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, ఆయిల్ పామ్ లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాల్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. పసుపు ఉత్పత్తులకు ఫార్మా మరియు ఆయుర్వేద రంగంలో ఉన్న అవసరాల దృష్ట్యా బోర్డు ద్వారా మార్కెటింగ్ లింకేజీలు కల్పించాలని కోరారు. ఆదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియచేశారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**- రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్ల నియామకం**

**హైదరాబాద్,అక్టోబరు23 వెలుతురు:**
తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందుకు సంబంధించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా నియమించిన అధికారులు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించారు. జీపీవోలు, ఇంజినీర్లు, సర్వేయర్ల నియమకాలతో ఉపాధి అవకాశాలని తమ ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని నియమించామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## ెలంగాణ గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు

**- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ**



**హైదరాబాద్, అక్టోబర్ 23 వెలుతురు:**
తెలంగాణ గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత లేఖ రాశారు. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూపు-1 నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్టు తనకు నిరుద్యోగులు ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. నిరుద్యోగులు లేవనెత్తుతున్న అంశాలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబర్ ఇవ్వడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని లేఖలో రాసుకొచ్చారు. గ్రూపు-1 పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని తెలుగు మీడియం అభ్యర్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఇటీవలే గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన 562 అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే.

## హైకోర్టు తీర్పు తర్వాత.. స్థానిక ఎన్నికలపై నిర్ణయం

**- మరోమారు కేబినేట్‌లో చర్చిస్తాం**

**- వివరాలు వెల్లడించిన మంరతి పొంగులేటి**



**హైదరాబాద్,అక్టోబర్23( వెలుతురు)**
..హైకోర్టు తీర్పు తర్వాత.. స్థానిక ఎన్నికలపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. "బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. హైకోర్టులో వచ్చేనెల 3న కేసు విచారణ ఉంది. ఉన్నత న్యాయస్థానం తీర్పు వచ్చిన తర్వాత కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. వచ్చేనెల 7న మళ్లీ కేబినెట్ సమావేశం ఉంటుంది. రాష్ట్రంలోని నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించాం. 1500 మెగావాట్ల బ్యాటరీ విద్యుత్ స్టోరేజ్ ప్లాంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. రామగుండం థర్మల్ ప్లాంట్‌ను డిస్‌మేంటిల్ చేయాలని నిర్ణయించాం. నల్గొండలోని ఫ్లోరైడ్ బాధితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. శ్రీశైలం నుంచి నల్గొండకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వాలని గతంలో నిర్ణయించాం. నల్గొండకు నీటిని తీసుకొచ్చేందుకు 44 కి.మీ టన్నెల్ నిర్మించాలి. టన్నెల్ బోర్ మిషన్ తో కాకుండా.. కొత్త టెక్నాలజీ ఉపయోగించి టన్నెల్ పూర్తి చేయాలని కేబినెట్‌లో నిర్ణయించాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు.

# మిస్టర్ గాదరి కిశోర్ .. ! నోరు హద్దులో పెట్టుకోండి.



**భువనగిరి ఎంపీ చామల పై గాదరి కిషోర్ అవమానకర వ్యాఖ్యలకు ఇదే చివరి హెచ్చరిక!**

**భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రజల నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**డా. రేఖ బోయలపల్లి తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**
డా. రేఖ బోయలపల్లి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సీటులో 2,22,000 పైగా మెజార్టీతో అద్భుత విజయం సాధించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి లో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధికమైన 70,000 మెజార్టీ ఎంపీ చామల కి వచ్చింది .. అదే మీరు రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రాంతం, గాదరి కిశోర్ ! ఇది మీకు ప్రజల ఇచ్చిన స్పష్టమైన తీర్పు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు, కానీ చామల కిరణ్ ని ఆశీర్వదించారు. అలాంటి పరిస్థితిలో మీరు మా ఎంపీపై అసభ్యమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు మరియు అప్రజాస్వామికం. మీకు మా ఎంపీ గురించి మాట్లాడే హక్కు లేదు. మీరు ఆయనపై వ్యాఖ్యానించే అర్హత కూడా లేదు. తుంగతుర్తి ప్రజల తీర్పు ఒక్క మాటలో చెప్పాలంటే .. "ప్రజలు నిన్ను తిరస్కరించారు, నిజాయితీ నాయకుడిని గెలిపించారు!" ఇది చివరి హెచ్చరిక. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు మా ఎంపీ చామల గారి మీద చేస్తే, ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కలిసి గట్టి సమాధానం ఇస్తారు. నిజమైన నాయకత్వాన్ని గౌరవించండి.

# "ఫీజు" బకాయిలపై బీజేపీ పోరుబాట

- లక్షలాది విద్యార్థులు, తల్లిదండ్రులు, యాజమాన్యాలతో కలిసి నవంబర్ తొలి వారంలో 'చలో హైదరాబాద్'
- ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలతో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ భేటీ
- బకాయిల చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోవడం లేదని వాపోయిన కాలేజీ యాజమాన్యాలు నెలానెలా బకాయిలు చెల్లిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీ కూడా నెరవేరడం లేదు
- సిబ్బందికి జీతాలు, కాలేజీ అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించే పరిస్థితి లేదని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుతో ఫోన్లో మాట్లాడిన బండి సంజయ్
- విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, యాజమాన్యాల పక్షాన పోరాడాలని నిర్ణయం
- బకాయిలు చెల్లించకపోతే రెండ్రోజుల్లో యాక్షన్ ప్లాన్ ను అమలుకు సిద్ధమైన బీజేపీ

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**
ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలి వారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తోంది. దీంతోపాటు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేదుకు కసరత్తు చేస్తోంది. గత రెండ్రోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావును కలిసి మద్దతు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రోజున మధ్యాహ్నం హైదరాబాద్ లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశమయ్యాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. "తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలున్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్,బీఈడీ,డిగ్రీసహా సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడంలేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు



ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేకపోతున్నం. జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీల నిర్వహణ పెనుభారంగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశాయి. "ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది."అని వాపోయారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుండి వచ్చినవాళ్లేనని, వాళ్లు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇస్తున్న హామీలేవీ అమలు కావడం లేదని వాపోయారు. "పోయిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6 వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకు ఒక్క నెల బకాయిలు కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీంలను పంపి బెదిరిస్తున్నారు"అంటూ వాపోయారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదని, తాము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ లతో మాట్లాడారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో వివిధ రూపాల్లో నిరసనలు తెలపడంతోపాటు నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించే విషయంపై చర్చలు జరిపారు. ఒకటి, రెండ్రోజుల్లో బీజేపీ పక్షాన రాష్ట్ర నాయకత్వం యాక్షన్ ప్లాన్ ను ప్రకటించే అవకాశాలున్నాయి.

## కెటిఆర్ పెడబొబ్బలు పెట్టి ఏం లాభం

**పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన మొగోడివి కాదు**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,అక్టోబర్23( వెలుతురు):**
సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్ 'కేటీఆర్.. నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చిగా వాగినంత మాత్రాన నువ్వు పెద్ద మొగోడివి కావు' అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నంత కాలం కేటీఆర్, కేసీఆర్ ఇద్దరు కలిసి తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. 'మీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో తెలంగాణ ప్రజలు తేల్చేశారు. అధికారంలో ఉన్న రోజుల్లో సువర్ణపురం దొంగల్లా పాలన చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రగతిభవన్ గడీ కట్టుకున్నారు. మీ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు కరివేపాకులా వాడి పారేశారు. మా ముఖ్యమంత్రి అందరినీ గౌరవంగా చూస్తారు. మీలా గేటు దగ్గర అవమానించి పంపించడం లేదు. వేదికలపై మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు. దళిత డిప్యూటీ సీఎంను కారణం చెప్పకుండా బర్తరఫ్ చేసిన చరిత్ర కూడా కేసీఆర్‌దే' అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.'అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసింది మీ చరిత్ర. పదేళ్ల అధికారంలో నిజాయితీగల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పక్కన పెట్టి రిటైర్డ్



అధికారులతో రాజ్యం నడిపారు. తెలంగాణ పోలీసులు ఏం పీకుతున్నారంటూ వాగుతున్నారు. వెయిట్ చేయి.. అన్ని చూస్తున్నాం. సొంత ఇళ్లు చక్కబెట్టుకోలేని నువ్వు మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతావా?. నీ చెల్లెలు అడిగిన ఒక్క ప్రశ్నకైనా ఇప్పటివరకు సమాధానం చెప్పావా?. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ చేస్తున్న రాజకీయ ప్రదర్శనలను ఆపు. నువ్వెంత ఎగిరిపెడ్డా ఉపయోగం లేదు.. నీ మూతి పళ్లే రాలుతాయి చూసుకో' అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,అక్టోబర్23( వెలుతురు):**
తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్‌ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.



# సంపాదకీయం.. డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !



దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్దిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది.

విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పడేనా


**- రష్యాపై ఒత్తిడి పెంచే యత్నంలో ట్రంప్**

**- చమురు సంస్థలపై నిషేధంతో చర్యలు**



**వాషింగ్టన్,అక్టోబర్23( వెలుతురు):** రష్యా అధ్యక్షుడు పుతిన్ , ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అనేక వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆయన ఆంక్షలు విధించారు. రష్యాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది. ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం. అయితే ట్రంప్ ఎత్తుగడలు ఇతరదేశాలకు కంటగింపుగా మారాయి. ఎప్పుడు ఎలా వ్యవహరిస్తారో తెలియని దుస్తితి నెలకొంది.

## శ్రీవారికి దర్శనానికి 18 గంటలు



**తిరుమల, అక్టోబర్23 ( వెలుతురు):** భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 21 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధదికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,853 మంది భక్తులు దర్శించుకోగా 22,551 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## చిత్తశుద్ధితోనే గాజాలో శాంతి

**- పరస్పర విశ్వాసం కూడా ముఖ్యం**

**గాజా,అక్టోబర్23( వెలుతురు):** కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి పది రోజులు గడిచినా తమ జీవితాల్లో చెప్పుకోదగ్గ మార్పులేమీ కనిపించడం లేదని అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిల్స్ వాపోతున్నారు. ఇజ్రాయిల్ బలగాలు చెదురుమదురుగా కాల్పులు జరుపుతునే వున్నాయని, ఆహార ట్రక్కులు రాకుండా అడ్డుకుంటునే వున్నాయని, దాంతో తమకు పాట్లు తప్పడం లేదని వారు పేర్కొం టున్నారు. గాజాలోకి ప్రవేశించేందుకు ఆరు వేలకు పైగా ట్రక్కులు వేచి వున్నాయని యుఎన్ఆర్‌డబ్ల్యుఎ తెలిపింది. ఇదిలావుండగా, దాడుల సమయంలో శిధిలాల గుట్టల కింద చిక్కుకునిపోయి మరణించిన తమ వారి మృతదేహాలను వెలికి తీయడం రోజురోజుకు సవాలుగా మారుతోంది. ఇంకా వేలాది మృతదేహాలు అక్కడే వున్నాయని గాజా పౌర రక్షణ దళ సభ్యులు తెలిపారు. పరిమితమైన పరికరాలు వుండడంతో పని సాగడం లేదని చెప్పారు. హమాస్ తన వద్ద గల మరో ఇద్దరు బందీల మృతదేహాలను ఇజ్రాయిల్‌కు గత రాత్రి అప్పగించింది. వీరిలో ఒకరు సైనికుడు కాగా, మరొకరు సామాన్య పౌరుడు. మరోవైపు ఇజ్రాయిల్ కూడా మరో 30మంది పాలస్తీనియన్ల మృతదేహాలను అప్పగించింది. వారి శరీరాలపై వేధించిన, కొట్టిన గుర్తులు కనిపిస్తున్నాయని గాజా ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. కళ్లకు గంతలు కట్టేసి, చేతులకు సంకెళ్లు వేసి కూడా వున్నాయని పేర్కొన్నారు.



గాజాలో టుఫా ప్రాంతంలో ఇజ్రాయిల్ బలగాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మరణించారు. ఇదిలావుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని సజావుగా అమలు చేయడం అంత సులభం కాదని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ నిలబెట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హమాస్ ఆయుధాలన్నింటినీ అప్పగించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇకపోతే ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత జరిగిన అతి పెద్ద మానవ ఊచకోతగా చూడాలి. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను, వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. మొత్తంగా ఇప్పుడు ట్రంప్ ఆదేశాలతో శాంతి ఒప్పందం కుదిరినా హమాస్ దీనికి ఎంతవరకు కట్టుబడి ఉంటుందన్నది అనుమానమే.

## వైకాపాపై విమర్శలు చేసి ..ఇప్పుడు చేస్తున్నదేమిటి

**అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం రచ్చ**

**రాజమండ్రి,అక్టోబర్23( వెలుతురు):** వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా నకిలీ మద్యం విచ్చలవిడిగా విక్రయిచారని ఎండగట్టిన టిడిపి, ఇతర కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత తామేమీ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నకిలీ మద్యం గుట్టురట్టు అవడంతో అధికార పార్టీ పరిస్థితి పరనింద, ఆత్మస్తుతిలా మారింది. అధికార టిడిపిలో మద్యం సిండికేట్ వ్యవహారం కలకలం రేపింది. ఈ వ్యాపారంలో కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న అక్రమ వ్యవహారాలు తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చాయి. సిటీ ఎంఎల్ఎకు అత్యంత సన్నిహితులలో ఒకరైన ఆ పార్టీ సిటీ ఇన్‌ఛార్జి మజ్జి రాంబాబు సిండికేట్ సభ్యునితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంభాషణలో నగరం, రూరల్‌లో మద్యం సరఫరా, అక్రమ అమ్మకాలు, పర్మిట్‌లపై సిండికేట్ నిర్ణయాలు, మద్యం బాటిల్‌పై ధరలు ఎలా పెంచాలి, బెల్ట్ షాపులు ఎలా నిర్వహించాలి, ఎక్సైజ్ అధికారులకు లంచాలు ఎలా ఇవ్వాలి, ఎవరికి ఎంత శాతం ఇవ్వాలి, ఎలా అడ్డగోలుగా అధిక ధరలకు అమ్మకాలు కొనసాగించాలి అనే అంశాలతో పాటు ఎక్సైజ్ శాఖ పోలీసులు కేసులు పెడితే సామూహికంగా ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై ఏకంగా బైలా రాసుకుంటామని సెలవిచ్చారు. రాజమహేంద్రవరం అర్బన్, రూరల్‌కు సంబంధించి 39 షాపు నిర్వాహకులు, యజమానులు సమావేశానికి హాజరు కావాలని ఆ సంభాషణ సారాంశం. జిల్లావ్యాప్తంగా 125 వైన్‌షాపులకు, మరో 25 బార్ అండ్ రెస్టారెంట్‌లకు దశలవారీగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయం విదితమే. గడిచిన ఏడాది కాలంగా ఈ షాపులకు అనుబంధంగా బెల్ట్‌షాపులు నిర్వహించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనేది సుస్పష్టం. ఈ అక్రమాలకు భరోసా ఇచ్చేలా అధికార పార్టీ నేత తెలపడం చర్చనీయాంశంగా మారింది. పాలక పెద్దల కనుసన్నలలోనే పాలక పెద్దల కనుసన్నల్లోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందనేది సుస్పష్టం. తాజా ఘటనతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడం ఖాయమని తేటతెల్లమవుతోంది. ఈ నేపథ్యంలో మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ తనదు కాదంటూ సమాధానం ఇచ్చారా.. అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అదే నిజమైతే ఎవరనేది వెల్ల డించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. టిడిపి సిటీ అధ్యక్షునిగా ప్రకటిం చినప్పటికీ మజ్జి రాంబాబు ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు. నగర ఎంఎ ల్ఎకు అత్యంత సన్ని హితుడు కావడంతో ఆయనపై రాజకీయ దురుద్దేశంతో ఇటువంటి కుట్ర చేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియాతో లింకులు కలిగి ఉంటే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందా లేదా అని ప్రశ్న తలెత్తుతోంది.మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం రాజకీయ పెద్దల కనుసన్నలలోనే మద్యం సిండికేట్ అక్రమాలకు తెరలేపుతోందని సుస్పష్టం. ఈ ఉదంతంపై తొలుత మాజీ



ఎంపీ మార్గాని భరత్ రామ్ ఈ ఆడియోను బహిర్గతం చేయడంతో పాటు మరుసటి రోజు పోలీసు ఉన్నతాధికారులను కలిసి సిండికేట్ అక్రమాలపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మజ్జి రాంబాబు సైతం మీడియా ముందుకు వచ్చి తాను మాట్లాడలేదని ఎఐ టెక్నాలజీని వినియోగించుకుని తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ వాపోయారు. తన రాజకీయ భవిష్యత్తుపై దురుద్దేశంతోనే మార్గాని భరత్ రామ్ ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. ఈ సమావేశం నిర్వహించిన హోటల్లోనే మద్యం సిండికేట్ సైతం సమావేశం అయింది. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాము ప్రభుత్వ నిబంధనల మేరకే వ్యాపారం చేస్తు న్నామని తమను రాజకీయాల్లోకి లాగొద్దంటూ సెల విచ్చారు.ఈ ఆడియో వెనుక ఎవరు ఉన్నారనే దానిపై ప్రభుత్వం, లేదా పోలీసుల నుంచి ఇప్పటివరకు ఎటువంటి. అధికార ప్రకటన రాలేదు. ఈ విషయమై మజ్జి రాంబాబును వివరణ కోరగా మద్యం షాపులు నష్టాల్లో కూరుకుపోతున్న నేపథ్యంలో వ్యాపార లావాదేవీలు క్షీణించాయని, ఈ నేపథ్యంలో రాజమండ్రి అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని 33 షాపు యజమానులతో స్థానిక హోటల్లో సమావేశం నిర్వహిస్తున్నామని, ఆ సమావేశంలో చర్చించే అంశాలన్నీ ఫోన్‌లో వివరించామన్నారు. మద్యం వ్యాపారంలో ఇలాంటి సమావేశాలు నిర్వహించడం సర్వసాధారణం అని రాంబాబు తెలిపారు.

## ఈనెల 27 తేదిన ఛత్ పూజ పండుగను నక్లెస్ రోడ్ లో ఘనంగా నిర్వహిస్తాం



**బషీర్ బాగ్ వెలుతురు 23 అక్టోబర్ :**

రెండు రోజుల 'ఛత్ పూజ' పండుగను ఘనంగా నిర్వహిస్తామని జన్ సేవా సంఘ్ తెలిపింది. భక్తుల అన్ని కోర్కెలు నెరవేర్చే ఉత్తర, మధ్య భారత దేశంలోని ప్రధాన పండుగ అయిన 'ఛత్ పూజ' సూర్య భగవానుడికి చేసే ఆరాధన పూజను నగరంలో 30 ఘాట్ల ప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం సహాయంతో అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహించనున్నట్లు జన్ సేవా సంఘ్ అధ్యక్షుడు అర్పిసింగ్, ట్రెజరీ వినిత్ సింగ్ తెలిపారు. నెక్లెస్ రోడ్ జరిగే పూజకు లక్ష మంది వస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ మాజీ డీజీ వికె.సింగ్(ఐపీఎస్) మార్గదర్శకత్వంలో గత 18ఏళ్లు గా నడుస్తున్న జన్ సేవా సంఘ్ తెలంగాణ సాంస్కృతిక అభివృద్ధికి గొప్ప సహాయకారిగా ఉందన్నారు. ఛత్ పండుగ కార్యక్రమాలలో భాగంగా ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటల నుంచి 7వరకు 28న 4గంటల నుంచి 7వరకు సూర్య భగవానుడికి నదీ, సరస్సులు, నీటి వనరుల ఒడ్డున ప్రార్ధనలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖ నిపుణులను ఛత్ ఘాట్ల వద్ద ప్రార్ధనలు చేసేందుకు ఆహ్వానించామని తెలిపారు. ఈ 2 రోజుల పండుగ మొదటి రోజు నహై-బాయ్(స్నానం చేయడం, తినడం) రెండవ రోజు ఖర్నా(ఉపవాసం, చిన్న సారి ఆహారం) ఉంటుందన్నారు. పండుగ ఏర్పాట్లకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి, చీఫ్ సెక్రటరికి, డిజిపికి, పోలీస్ కమీషనర్లకు, జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డిఎ కమిషనర్ కు వేలాది మంది సంఘ్ వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘ్ కార్యాలయం, సాంస్కృతిక భవనం కోసం. రెండు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెండు రోజులు జరిగే పూజకు సంబంధించిన పోస్టర్ ను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘ్ ప్రతినిధులు ఆవిష్కరించారు.

## తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో యువతకు ప్రాధాన్యత రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్



**బషీర్ బాగ్ వెలుతురు 23 అక్టోబర్:**

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు గురువారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుంది అన్నారు. అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ యొక్క మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలి అన్నారు.రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఐఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్ ఆఫీసర్ ప్రముఖ డాక్టర్ సింగం శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావ్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయకుమారి మైనార్టీ సెల్ నాయకుడు ప్రొఫెసర్ జలాలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు బకాయిలు విడుదల చేయండి

**- విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడడం సరికాదు.**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా, దీపావళికి 900 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ ఇస్తామని హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీ ఇంకా అమలు చేయకపోవడంతో,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు నవంబర్ 3 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదన్నారు గతంలో జరిగిన చర్చల మేరకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.యాజమాన్యాల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేవరకు బీసీ సంక్షేమ సంఘం పూర్తిగా మద్దతు పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల మధు గోదా రవీందర్ సురగొని వెంకటేష్ బండిగారి రాజు తదితరులు పాల్గొన్నారు



**నిన్నటి నుంచి హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద ఉన్న మానవోలు పొంగడంతో రహదారిపై నడుస్తున్న వాహనాలకు మరియు పాదచారులకు ఇబ్బంది అవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు జి రామన్ గౌడ్ దీనిని చూసి వెంటనే జలమండలి అధికారులతో మాట్లాడి మరమ్మత్ పనులను చేపట్టడం జరిగింది.**

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:

## హైడ్రా ను సైతం లెక్క చేయని

### చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలు..

### కట్టను చెక్కుతున్న ఆక్రమణ దారులు..

# కబ్జాదారులు..

### ప్రమాదంలో కూకట్ పల్లి నల్ల చెరువు....

### బఫర్ మింగినా.. ఏంచక్కా ఎన్వోసీ

### కూకట్ పల్లిలో ప్రభుత్వ అధికారుల తీరిది..





*అంగబలం, అర్ధబలం ఉంటే ఏమైనా చేయవచ్చు. నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నిర్మాణాలు చేపట్టవచ్చు. హైడ్రా లాంటి వ్యవస్థను కూడా కప్పేయవచ్చు. ఇందుకు కూకట్పల్లిలో జరుగుతున్న నిర్మాణాన్ని నిదర్శనంగా చెప్పవచ్చు. కూకట్ పల్లి చుట్టూ ఉన్న చారిత్రక గొలుసు కట్టు నల్ల చెరువు రోజురోజుకు కుచించుకపోయి ప్రమాదకరంగా మారింది. కబ్జాలే ఇందుకు కారణం. ఇప్పటికే గొలుసు కట్టు చెరువుల ఎఫ్ టి ఎల్, శిఖం భూములను ఆక్రమించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెరువుల పరిరక్షణ ధ్యేయంగా హైడ్రా ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లిలోని నల్లచెరువు విస్తీర్ణం 27 ఎకరాలు ఉండగా.. 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు హైడ్రా అధికారులు గుర్తించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది ఇటీవల కూల్చివేశారు. అయినా అక్రమ దారులు ఇవేవీ తమకు పట్టనట్లు హైడ్రా అంటే లెక్కలేదన్నట్లుగా ఇప్పుడు చెరువు కట్టను కబ్జా పెడుతున్నారు. వాటిని ఆనుకొని బఫర్ జోన్ లో తవ్వకాలు, భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. శిఖం, ఎఫ్ టి ఎల్ అంటే పరవాలేదు కానీ ఏకంగా చెరువు కట్టలను వదలకుండా ఆక్రమిస్తున్న వైనం విస్తుగొలుపుతుంది.?*







**కూకట్ పల్లి అక్టోబర్ 23 వెలుతురు :** కూకట్ పల్లిలోని నల్ల చెరువు కట్టకు అనుకొని బఫర్ జోన్ ని కొందరు మింగేసారు. అయితే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఏంచక్క...మీరు భవనాలు కట్టేసుకోవచ్చు అంటూ నిరభ్యంతర పత్రం (ఎన్ఓసి ) జారీ చేశారు. అధికారులు జేబులు నిండిందే చూస్తున్నారు తప్ప అక్రమ నిర్మాణాలను అడ్డు కట్ట వేద్దామని ఆలోచన రానివ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులకు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాధులు చేసిన పట్టించుకోవడం లేదని తీవ్ర స్థాయిలో అధికారుల పనితీరు మీద ధ్వజమెత్తుతున్నారు. బఫర్ జోన్‌లో పర్మిషన్‌లు ఇచ్చి అధికారులు చేతినిండా డబ్బులు సంపాదిస్తున్నారు. బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు సాగించడంతో హైడ్రా అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

### బఫర్ జోన్ మరిచారా..?


చెరువులతో పాటు చెరువు కట్టలకు బఫర్ జోన్ ఉంటుంది కేవలం కట్ట వరకే దాని పరిధి అనుకుంటే పొరపాటే. ఇరిగేషన్ శాఖలో ఉన్న జీవోల ప్రకారం చెరువు కట్ట మూడున్నర మీటర్లు ఎత్తు ఉంటే కట్ట నుంచి పది మీటర్ల వరకు బఫర్ జోన్ గా పరిగణిస్తారు. కట్ట ఎత్తు మూడున్నర మీటర్ల కంటే తక్కువగా ఉంటే ఐదు మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుంది. బఫర్ జోన్ దాటి కట్టను ఆనుకొనే నిర్మాణాలను చేపడుతున్న తీరు చాలా ప్రమాదకరంగా ఉంది. ఇది ఇలా ఉండగా ఏకంగా జిహెచ్ఎంసి అధికారులే తమకు పర్మిషన్ ఇచ్చారని ఏకంగా కబ్జాదారుడు చెబుతున్న మాటలే ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. బఫర్ జోన్ లో ఉన్నప్పటికీ అధికారులు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇస్తారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీలైనంత త్వరగా నిర్మాణాన్ని తొలగించకపోతే హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):** నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న







అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని.. బహిరంగ మార్కెట్లో దీని ధర రెండు కోట్ల 70 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఏ1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్ / గంజాయి ట్రాన్స్‌పోర్టర్, ఏ2 షేక్ సోహైల్, ఏ3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రహమాన్, ఒడిస్సాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడుగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని (28) హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

## అధికారులపై ఒత్తిడితోనే వీఆర్ఎస్‌లు

### - ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్,అక్టోబర్23 ( వెలుతురు):** రేవంత్‌రెడ్డి పాలనలో ఐఏఎస్ అధికారులు భయపడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. వారి స్వార్థం కోసం అధికారులపై ఒత్తిడి తేస్తున్నారని మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ వీఆర్ఎస్ తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై అనుమానాలకు తావిస్తోందని అన్నారు. రిజ్వీ ఎందుకు వీఆర్ఎస్ తీసుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పాలని డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. 'మంత్రులు ఒత్తిడికి లొంగకపోతే వాళ్లని బలి చేస్తారా..?' అని ఆయన దుయ్యబట్టారు. 'మీ స్వార్థం కోసం అధికారులని వేధిస్తారా..?' అని లక్ష్మణ్ ఘాటుగా విమర్శించారు. ఇంకా విచారణ పేరుతో సీనియర్ ఐఏఎస్ అధికారిని వేధించడం తగదని ఆయన హితవు పలికారు. ఒకవేళ తప్పుచేసి ఉంటే ఇన్నిరోజులు ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను ఆయన నిలదీశారు.

# శ్వేతగిరి నాచారం లో గిరిప్రదక్షణ ప్రారంభించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి

- లక్ష్మీ నరసింహ జై.. శ్రీలక్ష్మీ నరసింహ జై భజన నామస్మరణ నినాదాలతో మారుమ్రోగిన నాచగిరి
- కాషాయ భగవద్వాజాలు ఊపుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలిపోయిన భక్తులు

**తూప్రాన్, వెలుతురు అక్టోబర్ 23:**

శ్వేతగిరి నాచారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గిరిప్రదక్షణ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి ఆశీస్సులతో ప్రారంభమైన ఈ గిరిప్రదక్షణలో వేలాది మంది భక్తులు పాల్గొని తన్మయత్వం పొందారు. రెండవసారి నిర్వహిస్తున్న ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమానికి నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త నేతృత్వం వహించారు. ఆయన మార్గదర్శకత్వంలో గిరిప్రదక్షణ నరసింహ జై.. లక్ష్మీ నరసింహ జై... అంటూ నామస్మరణతో మారుమ్రోగింది. "జై శ్రీ నరసింహ – జై లక్ష్మీ నరసింహ జై" నినాదాలతో భక్తులు కేరింతలు కొడుతూ ముందుకు సాగారు. కొండల మధ్య ప్రతిధ్వనించిన భక్తుల జైకారాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మహిళామణులు మంగళహారతులు పట్టి, సన్నాయి బాజా, బజంత్రీలు, మేళతాళాల సవ్వడితో భక్తులను స్వాగతం పలికారు. గజ్జెల గల్లులు, కంజెరాల చప్పుళ్లు, హారతుల దీప కాంతులు కలసి శ్వేతగిరి ప్రాంగణం భక్తి మయంగా మారింది. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి గారు భక్తులను ఆశీర్వదిస్తూ మాట్లాడుతూ "శ్వేతగిరి పుణ్యక్షేత్రం లో గిరిప్రదక్షణ చేయువారికి ఆయురారోగ్యాలు, మానసిక శాంతి లభించి పుణ్యం, పురుషార్థం లభిస్తాయి అని అన్నారు. కలియుగంలో పిలిచిన వెంటనే పలుకే దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి," అని తెలిపారు. అనంతరం నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ "శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి గారి దివ్య సాన్నిధ్యంలో గిరిప్రదక్షణ భక్తి ఉత్సాహాల మధ్య విజయవంతంగా ప్రారంభమైంది అని అన్నారు. స్వామి వారు చూపిన దిశ దశ మార్గనిర్దేశాలతో నాచగిరి లో గిరిప్రదక్షణకు ఆధ్యాత్మిక ప్రాధాన్యత పెరిగింది అని అన్నారు.



ఈ పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మానవ జన్మను సార్థకం చేసుకున్నారు అని తెలిపారు. ప్రతి నెల "స్వాతి నక్షత్రం" రోజు గిరిప్రదక్షణ నిర్వహిస్తామని, తదుపరి కార్యక్రమానికి మరింత మంది భక్తులు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శ్వేతగిరి కొండలు భక్తి తరంగాలతో, నరసింహ నామస్మరణతో మారుమ్రోగాయి.

## విద్యాభివృద్ధికి దివీస్ సహకారం

**వెల్లంకి లోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, దివీస్ ప్రతినిధి గోపి**




**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 23**

ప్రభుత్వ పాఠశాలలకు దివిస్ లేబరేటరీ అందిస్తున్న సహకారంతో విద్యాభివృద్ధి జరుగుతుందని రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి తెలిపారు. దివిస్ సి. ఎస్. ఆర్. నిధులు రూ. రెండు లక్షలు కేటాయించి జెడ్పి ప్రాథమిక పాఠశాలలకు సరఫరా చేసిన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను గురువారం వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం పాఠశాలలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు దివిస్ లాబరేటరీ సరఫరా చేసిన నోట్ బుక్స్ బ్యాగులు ప్రయోగ పరికరాలు విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కృతజ్ఞతలు తెలిపారు. తాము అంకితభావంతో వెల్లంకిలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో దివిస్ లేబరేటరీ ప్రతినిధి గోపి చౌదరి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిదానపల్లి లో గ్రామసభ



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 23**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా మండలంలోని నిదాన పల్లి గ్రామపంచాయతీలో 2025-2026 సంవత్సరము లోని పనులను గుర్తించుటకు గాను గ్రామసభ గురువారం ఏర్పాటు చేశారు. గ్రామసభలో టెక్నికల్ అసిస్టెంట్ మధు మాట్లాడుతూ రైతులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏ ఏ పనులు చేసుకోవాలో వారికి వివరంగా తెలిపారు. ఇ కేవైసీ చేసుకొని వారు ఉంటే చేసుకోగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్, టెక్నికల్ అసిస్టెంట్ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యమ, గ్రామ ప్రజలు కొండ మల్లేశం, దయ్యాల బీరప్ప, కొండపార్వతమ్మ,కొండ నరసమ్మ, వర్క్ ల చంద్రయ్య, చల్ల యాదమ్మ, ఆగు యాదమ్మ, కడారి మల్లయ్య, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, విజయ, బేబీషాలని తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు అభివృద్ధికి నూతన ఊపిరి
## మూడు మున్సిపాలిటీలకు రూ.45 కోట్ల నిధులు

**- అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబాటుకు కృతజ్ఞతలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్‌చెరు వెలుతురు అక్టోబర్ 23:**



పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల, ఇస్నాపూర్ మరియు గడ్డపోతారం మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు చొప్పున మొత్తం రూ.45 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మరియు కార్మిక, ఉపాధి, గనులు శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్, ఈ నిధులు మున్సిపాలిటీలలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, పారిశుద్ధ్య సదుపాయాలు, వీధి లైటింగ్ మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించబడతాయని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరు పరిసర ప్రాంతాల ప్రజల ఎన్నేళ్ల అభివృద్ధి ఆశలను ఈ నిర్ణయం నెరవేర్చిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజాహిత నిర్ణయం పటాన్‌చెరు ప్రాంతం సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## డాక్టర్ డి. ఓంప్రకాష్‌కు ఘన సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 23 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ డి. ఓంప్రకాష్ గారిని గురువారం నారాయణఖేడ్ పట్టణంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ..డాక్టర్ ఓంప్రకాష్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారు. అన్నదాన కార్యక్రమాలు, రక్తదానం, మానవ హక్కుల పరిరక్షణ, సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. నారాయణఖేడ్‌లో సామాజిక సేవ అనగానే గుర్తుకొచ్చేది ఓంప్రకాష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ ఆనంద్, ఖైసార్, సురేష్ గౌడ్, పండరి, రాహుల్, నవీన్, రాకేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి - ఏబీవీపీ

- విద్యార్థి ద్రోహి ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు

**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 23 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ రాజు డిమాండ్ చేశారు. గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ చౌరస్తా వద్ద అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజు, "రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు" అని విమర్శించారు. అలాగే ఆయన మాట్లాడుతూ, "కేవలం ఎన్నికల సమయంలోనే విద్యార్థులు గుర్తొస్తున్నారు. డైవర్షన్ రాజకీయాలు ఆడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. వెంటనే రూ.8,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి. లేనిపక్షంలో సీఎం, మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శంకర్, విజయ్, రాకేష్, వికాస్, నవీన్, పందు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాభివృద్ధికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్లు దోహదం

- జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 23 :**




సంగారెడ్డి జిల్లా :- పట్టుదలతో చదివి ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధన దిశగా విద్యార్థులు నిరంతరం ప్రయత్నం చేయాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి అన్నారు . గురువారం నాడు జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవా వాలంటీర్ చంద్ర శేఖర్ ఆచార్య ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు వివిధ స్కాలర్షిప్లు అందజేయడం కోసము అనేక పరీక్షలు ఉంటాయని అలాంటి పరీక్షలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాలన్నారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం స్కాలర్షిప్లు అందజేస్తారన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ విశ్వనాథ్ ,పాఠశాలల హెచ్ఎంలు మన్మధ కిషోర్ , యాదవ రెడ్డి , ఉపాధ్యాయులు యాదగిరి, రాజయ్య, రాజశేఖర్ ,చంద్రశేఖర్ ఆచార్య, ధన్ సింగ్ ,చరణ్ సింగ్ , సత్తయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు .

## ఘట్కేసర్‌లో గోరక్షకుడిపై కాల్పులు - రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం?

- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలి...
- తీవ్రంగా ఖండించిన బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్...

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**



మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో గోరక్షకుడు సోను సింగ్ (ప్రశాంత్)పై జరిగిన ఘాతుకర కాల్పుల ఘటనపై సంగారెడ్డి జిల్లా బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం వారు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో, గోమాతలను రక్షించే గోరక్షకులపై దాడులు జరగడం, సనాతన ధర్మం పట్ల అవమానం, చట్టవ్యవస్థ పట్ల అవిశ్వాసం పెరుగుతున్నందుకు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోవులను అక్రమంగా తరలించే వారిని కాపాడుతూ, గోరక్షకులపై హింసలు, కాల్పులు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ ఘట్కేసర్ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల హత్య, ఇప్పుడు ఘట్కేసర్‌లో గోరక్షకుడిపై కాల్పుల ఘటన ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నట్టు, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజల ఆగ్రహం మరింత ఉద్ధృతం అవుతుందని హెచ్చరించారు.

## రాష్ట్ర జట్టుకు నెక్సస్ విద్యార్థుల ఎంపిక




**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 23 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ కోరుట్లలో ఇటీవల (19-10-2025) జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ నెక్సస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ నరేష్ చారి తెలిపారు. బాలికల విభాగంలో అనన్య, నైనిక, కీర్తన, అక్షర బాలుర విభాగంలో హనోక్, ఆదిత్య రాష్ట్ర జట్టులో స్థానం దక్కించుకున్నారని వివరించారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల డైరెక్టర్ కిషన్, హెడ్‌మాస్టర్ నిర్మల, పి.ఇ.టి వంశీ, గీత, అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులు వచ్చే నెల జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నారని ఆయన తెలిపారు.

## 60ఇద్దరు విద్యుత్ తీగల దొంగలు అరెస్టు

**హైదరాబాద్ అక్టోబర్23( వెలుతురు):**

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ తీగలను దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని నిందితులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. నిందితుల నుంచి మారుతి స్విఫ్ట్ కారు బజాజ్ పల్సర్ బైకు నాలుగు లక్షల విలువైన విధ్యుత్ వైర్లు 81 బేండల్ స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ బిహర్ కు చెందిన దీలిప్ కుమార్ హఫీజ్ పేట లో నివాసం ఉంటున్న నిశాల్ కరల్కర్ స్నేహితులు. జాల్సలకు అలవాటు పడిన నిందితులు నిర్మాణంలో ఉన్న భవనాల్లో నిల్వ చేసిన విధ్యుత్ వైర్లు బేండల్ లను దొంగలిస్తారు.పగలు రేక్కి నిర్వహించి రాత్రి పుట కారులో వేళ్ళి విధ్యుత్ వైర్లు దొంగిలిస్తారు. నిదితులపై గతంలో ఎనిమిది కేసులు మియాపూర్ లో మూడు కేసులు మొత్తం 11 కేసులు ఉన్నాయని అన్నారు.

# చిత్ర పరిశ్రమలో తెలంగాణ యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**- స్వరాష్ట్ర వనరులను వినియోగించే దిశగా భారీ చిత్ర నిర్మాణం అవసరం...**

**- పి. రాములు నేత, జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు...**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 23:**
తెలంగాణ రాష్ట్ర యువత ప్రతిభకు గుర్తింపు లభించేలా, రాష్ట్ర చిత్ర పరిశ్రమలో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను వినియోగించుకోవడంలో విఫలమవుతున్న పరిస్థితిని మార్చేందుకు, యువత ఆధారిత భారీ చిత్రాన్ని నిర్మించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాములు నేత, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, పి. అరవింద్ లు కలిసి తెలంగాణ రాష్ట్ర చిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజుని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రాములు నేత మాట్లాడుతూ ు "తెలంగాణ రాష్ట్ర యువతకు విశేష ప్రతిభ ఉన్నప్పటికీ, చిత్ర పరిశ్రమల్లో అవకాశాలు లభించడం లేదు. రాష్ట్ర సహజ సౌందర్యాన్ని ప్రతిబింబించేలా సినిమాలు నిర్మిస్తే టూరిజం, ఉపాధి రంగాలు అభివృద్ధి చెందుతాయి," అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన దిల్ రాజు గారు, త్వరలో జహీరాబాద్ ఎత్తిపోతల ప్రాంతం, గొట్టం గుట్ట వంటి ప్రదేశాల్లో స్థానిక యువతతో సినిమా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాములు నేత దిల్ రాజుకి కృతజ్ఞతలు తెలుపుతూ ు "ఇలాంటి ప్రయత్నాలు తెలంగాణ యువతలో చైతన్యాన్ని నింపుతాయి" అని అన్నారు. అదేవిధంగా వికారాబాద్ అనంతగిరి, సింగూరు ప్రాజెక్టు వంటి సహజ సౌందర్య ప్రదేశాల్లో చిత్రాలు నిర్మిస్తే రాష్ట్ర టూరిజం, ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని ఆయన సూచించారు.

# వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

**- హెచ్చరించిన వాతావరణశాఖ**

**హైదరాబాద్,అక్టోబర్23 ( వెలుతురు):**



తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

**- పజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**




**యాదగిరిగుట్ట,అక్టోబర్23( వెలుతురు):**
రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరఫున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన ప్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్

## పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధి నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం



**అమరావతి,23అక్టోబరు వెలుతురు:**
దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవంతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్క ృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా ెద్దఎత్తున రహదారులు వంతెనలు,విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.

ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య-అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐటిఐ ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది. పూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలికసదుపాయాలు,ఉద్యోగ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది.అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది.సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది.మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి.అదే విధంగా తూర్పు భారతదేశంలో స్థిరమైన అభివృద్ధి వైపు పూర్వోదయ ఒక ముఖ్యమైన ముందడుగా చెప్పవచ్చును.

సమానమైన వృద్ధిని సృష్టించడం మరియు తూర్పు భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది.మౌలిక సదుపాయాలు,విద్య మరియు ఆర్థిక సాధికారతలో కొనసాగుతున్న పెట్టుబడులతో 2047 నాటికి వికసిత్ భారత్ అనగా అభివృద్ధి చెందిన భారతదేశంగా మారే ప్రయాణంలో పూర్వోదయ పథకం తూర్పు తీర ప్రాంతంలో ఒక కీలక పాత్ర పోషించనుంది.ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్ధసారధి రెడ్డి,రాష్ట్ర ఆర్థిక,ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,ఆర్ధికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,ప్రణాళికాశాఖ జెఎస్ అనంత శంకర్,నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

# కొనసాగుత్తున్న లోకేశ్ పర్యటన

**- బుపా ఆసియా పసిఫిక్ చీఫ్‌తో భేటీ**



**మెల్‌బోర్న్,అక్టోబర్23( వెలుతురు):**
బ్రిటీష్ మల్టీనేషనల్ హెల్త్ కేర్ అండ్ ఇన్సూరెన్స్ సంస్థ బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్, దినేష్ కంతేటి లతో మంత్రి నారా లోకేశ్ మెల్‌బోర్న్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో శరవేగంగా విస్తరిస్తున్న విశాఖలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. గ్రామీణ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సూచించారు. బుపా సీఓఓ బిజల్ సెజ్ పాల్ మాట్లాడుతూ... లండన్ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థకు 190 దేశాల్లో 38 మిలియన్ల కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆరోగ్య బీమా, డిజిటల్ ఆరోగ్య సేవలతో పాటు యూకే, ఆస్ట్రేలియా, స్పెయిన్‌లో వృద్ధుల సంరక్షణ కోసం కేర్ హోమ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్‌తో మంత్రి నారా లోకేశ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయని, గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్‌కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్‌పై పని చేయాలన్నారు. ఏపీలో 1053 కి.మీ సువిశాల తీరం ఉందని, విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీ యువతకు గ్రీన్ జాబ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు సహకారం అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# టిడిపిలో లోపించిన అంతర్గత కమ్రశిక్షణ

**- కేశినేని, కొలికిపూడి వివాదంతో బట్టబయలు**



**విజయవాడ,అక్టోబర్23 వెలుతురు:**
తెలుగుదేశం పార్టీ నేతల మధ్య అంతర్గత క్రమశిక్షణ, టీడీపీ లో కట్టుబాట్లు ఎక్కువ అని నేతలు చెబుతూ ఉంటారు.. కానీ, వాస్తవ పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది.. గతంలో టీడీపీ నేతలు కొంత క్రమశిక్షణ తోనే ఉన్న పరిస్థితి.. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత టీడీపీ నేతలు బాగా రోడ్డెక్కిన పరిస్థితి కనిపిస్తోంది× ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేస్కోవడం.. పాలనా పరంగా.. రాజకీయంగా విమర్శలు చేసుకుంటున్న పరిస్థితి వచ్చింది. తాజాగా తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఎంపీ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్నారు కొలికలపూడి.. పదవులు అమ్ముకుంటున్నారు అన్నారు.. దీనిపై ఎంపీ కూడా ఘాటుగా స్పందించారు.. తను నిఖార్సయిన టీడీపీ కార్యకర్తను అంటున్నారు కేశినేని చిన్ని.. తనపై చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు..ఒక గిరిజన మహిళ వివాదంతో మొదలైన ఘటన వీరి మధ్య వివాదానికి కారణం అయింది. టీడీపీలో ఉన్న అంతర్గత విభేదాల కారణంగా రచ్చ స్టార్ట్ అయింది.. ఇంకా కొన్ని జిల్లాలో ఎంపీ.. ఎమ్మెల్యే ల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఎంపీ బైరెడ్డి శబరి.. ఎమ్మెల్యే రాజ్ శేఖర్ రెడ్డి అంశం. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి డైరెక్ట్ గా కౌన్సిల్ సమావేశంలో టీడీపీ నేతలపై విమర్శలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నా కూడా నేతలు ఇదే తరహా వైఖరి కొనసాగించడం.. తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. పార్టీ లైన్ దాటి పోవద్దు అని చెప్తున్నా కూడా ఇదే లైన్ లో నేతలు ఉన్నారు.. దీంతో టీడీపీ అధిష్టానం.. తిరువూరుతో పాటు మరికొన్ని నియోజకవర్గాల నేతలను రేపు పార్టీ కార్యాలయానికి రమ్మని పిలిచినట్టుగా తెలుస్తోంది.. దీంతో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది అనేది హాట్ టాపిక్ అయింది.. అయితే, నాకు అధిష్టానం నుంచి ఎటువంటి పిలుపు లేదు.. నన్ను ఎవరు రేపు పార్టీ ఆఫీసుకి రమ్మని చెప్పలేదు అన్నారు ఎంపీ కేశినేని చిన్ని నాపై ఎవరు ఆగ్రహం వ్యక్తం చేయలేదన్న ఆయన.. ఎమ్మెల్యే కొలికపూడిని రేపు అధిష్టానం రమ్మని చెప్పారేమో నాకు సమాచారం లేదన్నారు కేశినేని చిన్ని.. మరి ఎవరెవరిని టీడీపీ అధిష్టానం పిలిచింది.. ఎవరిపై చర్యలు తీసుకోనున్నారు అనేది రేపు తెలిసే అవకాశం ఉంది.

# భక్తి, ప్రేమ, వెలుగుల పండుగ

**- హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో**

**ఘనంగా గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం**

**హైదరాబాద్ అక్టోబర్23( వెలుతురు):**
బంజారాహిల్స్ లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో గురువారం నాడు శ్రీ గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, భజనలు, కీర్తనలు, దీపాల వెలుగులతో వైభవంగా అలంకరించారు. మరోవైపు ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అద్భుతమైన గోవర్ధన పర్వత ప్రతిరూపం భక్తులను అమితంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా స్వామివారికి 56 రకాల ఫలహారాలు – మిఠాయిలు, వంటకాలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలతో కూడిన అన్నకూట సమర్పణను భక్తిపూర్వకంగా నివేదించారు. ఉదయం కార్యక్రమాలు ఆలయ గోశాలలో గోపూజతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆవులు, దూడలకు శ్రీకృష్ణ ప్రసాదాన్ని సమర్పించారు. గోవర్ధన పర్వత ప్రతిరూపం ఆవిష్కరణ జరిగింది. ఆ తర్వాత అన్నకూట మహోత్సవంలో భాగంగా అనేక రకాల నైవేద్యాలు సమర్పించి, అనంతరం భక్తులు గోవర్ధన పర్వతం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ సత్య గౌర చంద్రదాస ప్రభూజీ గోవర్ధన లీలల ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి ప్రసంగించారు. ఇంద్రుడి ఆగ్రహం నుంచి బృందావన వాసులను రక్షించేందుకు దేవాధిదేవుడైన కృష్ణ పరమాత్ముడు, గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన సంఘటన, భక్తుల పట్ల భగవంతుడికి ఉన్న అపారమైన కరుణకు ప్రతీక అని ప్రభూజీ ప్రవచించారు. గొవర్ధనగిరిని ఆరాధించిన వారికి ఆరోగ్యం, సంపద, శాంతి మరియు శ్రేయస్సు తప్పక కలుగుతాయని ప్రభూజీ అన్నారు.

# వర్ష ప్రభావిత జిల్లాల పరిస్థితులపై ప్రభుత్వం అప్రమత్తం

## సమీక్షించిన ముఖ్యమంత్రి, మంత్రులు, జిల్లా కలెక్టర్లు

**అమరావతి, అక్టోబర్23( వెలుతురు):**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. రాష్ట్రంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు మంత్రులు వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షలు నిర్వహించి అప్రమత్తం చేయడం జరిగింది.

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ నుంచి అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కడప, తిరుపతి జిల్లాల పరిస్థితిపై సీఎస్ మరియు ఆర్టీజీ అధికారుల నుంచి సమాచారం సేకరించి, యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభావిత ప్రాంతాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను పంపించాలని సూచిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కాలువలు మరియు చెరువుల గట్లు బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని ఆదేశించారు. అంతేకాక, అంటువ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కూడా ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత విజయవాడలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశం ఉండటంతో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణాల్లో డ్రైనేజీలను క్లియర్ చేసి వర్షపు నీరు సకాలంలో వెళ్లేలా చూడాలని, ఇరిగేషన్ అధికారులు కట్టల వెంబడి ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వచ్చే వారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. పిడుగులతో కూడిన వర్షాలు పడేటప్పుడు రైతులు పంట పొలాల్లో ఉండరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రకాశం జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి కలెక్టరేట్ నుండి మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక పరిస్థితులు, సన్నద్ధతపై వివరాలు పరిశీలించి, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అవాంఛనీయ పరిస్థితులు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వర్ష ప్రభావిత మండలాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని, వాగులు పొంగుతున్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అక్టోబర్ 22 నుంచి 25 వరకు భారీ పిడుగులు, గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రజలకు హెచ్చరించారు. లోతట్టు, తీరప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదు, ఇప్పటికే ఉన్నవారు త్వరగా తీరానికి చేరుకోవాలి అని సూచించారు. జిల్లా యంత్రాంగం అంతా ఎంతో అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత కేంద్రాలకు తరలించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూం (0861-2331261, 7995576699) ఏర్పాటు చేయబడిందన్నారు. వర్షాలు, గాలులు, ఉరుములు, విద్యుత్ ప్రమాదాలు, చెరువులు, కాలువల గండ్ల విషయంలో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని తక్షణ సహాయం కోసం వెంటనే జిల్లా కంట్రోల్ రూం ను సంప్రదించాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నెల్లూరు నగరంలో మున్సిపల్ అధికారులు సమర్థవంతంగా సేవలు అందించారని, మురుగునీరు, డ్రైనేజ్ సిస్టంను సరిచేయడం, ప్రధాన కాలువల్లో సిల్ట్ తొలగించడం, నీరు నిలకడగా పారే విధంగా డైవర్షన్ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారని కలెక్టర్ ప్రశంసించారు. బాపట్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువు గట్లను పటిష్టపర్చాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల వద్ద అధికారులు నియమించి, సముద్రంలో వేటకు వెళ్లిన 42 మంది జాలర్లను సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని, ఎరువుల నిల్వలను యాప్‌లో అప్డేట్ చేయించాలని, ఇ. పంటల నమోదు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన గృహాలను త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లాలోని పరిస్థితులను సమీక్షిస్తూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాల పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలకు నేడు సెలవు ప్రకటించబడం జరిగిందన్నారు. పామూరు మరియు సి.ఎస్. పురం మండలాల్లో ఎక్కువ వర్షపాతం నమోదైన కారణంగా ఆయా ప్రాంతాల్లోని విద్యా సంస్థలకు కూడా సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ఏ ప్రాంతంలో వాగులు పొంగిపొర్లునంటే, సంబంధిత మండల అధికారులు స్థానికంగా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించవచ్చని ఆయన సూచించారు. ప్రజలు భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు.

కర్నూలు జిల్లాలో వాయుగుండం ప్రభావంతో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, లోతట్టు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం ఉండాలని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. పంట నష్టం నివారించేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖలు రైతులకు సూచనలు ఇవ్వాలి. జిల్లా కేంద్రం మరియు ప్రతి మండలంలో 24/7 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, షెల్టర్‌లు, ఆహార పదార్థాలు అందించే విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆ జిల్లాలోని పరిస్థితులను సమీక్షిస్తూ వాగులు, వంకలు, నదులు పొంగిపొర్లడం, చెరువులు మరియు కుంటలు నిండకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్లు (9491077325, 08572-242777) సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఇూాణహీా) సూచనల మేరకు అధికారులు అతి భారీ వర్షాలకు తగు జాగ్రత్తలు చేపట్టి, ప్రత్యేకంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సీజనల్ వ్యాధుల నియంత్రణకు దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను ప్రమాద స్థలాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వచ్చే మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రైతులను ముందస్తుగా హెచ్చరించి, అవసరమైన సూచనలు మరియు సహాయక చర్యలు అందించాలని, కూలిపోయే భవనాల దగ్గర ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయగా (నంబర్: 0884-2356801), ఎటువంటి ఇబ్బంది, రోడ్డు, చెట్టు కూలడం, ట్రాఫిక్ సమస్యలు ఎదురైనప్పుడు సిబ్బంది వెంటనే స్పందించాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజనల్ మరియు తాసిల్దార్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయని, వాటిని ప్రజలు ఉపయోగించవచ్చని కలెక్టర్ కోరారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. అధికారులతో సమీక్షిసూ ఎటు వంటి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్ల కుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న గృహాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, వర్షంలో విద్యుత్ స్థంభాలను తాకరాదు అని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 0864-3220226 నంబర్‌లో కాంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్ కడప జిల్లాలో రాబోయే భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఉంది. కలెక్టరేట్‌లో అత్యవసర సహాయ సమాచారానికి 08562-246344 నంబర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. వాతావరణ హెచ్చరికల మేరకు నేడు అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగింది. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసి, అధికారులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కుందూ, పెన్నా నదీ పరివాహక ప్రాంతాలు మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు, రైతులు పంటలు, ధాన్యం, పశు సంపదను సురక్షితంగా ఉంచుకోవాలని, ఏవైనా అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనప్పుడు కంట్రోల్ రూమ్ లేదా మండల తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.తిరుపతి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ మరియు ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీలు, జూనియర్ కళాశాలలకు నేడు సెలవు ప్రకటించబడింది. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ సూచనల మేరకు, డివైఈఓలు, ఎంఈఓలు మరియు ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ సమాచారాన్ని వెంటనే తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. అక్టోబర్ 23 ఉదయం 6:30 గంటలకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఉత్తర అంతర్గత తమిళనాడు మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ, ఇవాళ అల్పపీడనంగా బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడవచ్చు. మిగతా జిల్లాల్లో కూడా కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు సంభవించే అవకాశం ఉంది. ప్రజలు చెట్ల క్రింద నిలబడకూడదని, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. అక్టోబర్ 23 ఉదయం 9:30 గంటలకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన సమాచారం ప్రకారం, బలహీనపడిన తీవ్ర అల్పపీడనం ప్రస్తుతం ఉత్తర తమిళనాడు మరియు దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో కొనసాగుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో దక్షిణ అంతర్గత కర్ణాటక దిశగా కదులుతూ మరింత బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా మరియు రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వర్షాలు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడవచ్చు. తీరం వెంబడి గంటకు 30-50 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండకూడదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.



## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

**- బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా**

**- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయనగరం, అక్టోబర్23( వెలుతురు):**

బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

## వర్ష ప్రభావ పరిస్థితులపై చంద్రబాబునాయుడు ఆరా

**- దుబాయయ్ నుంచి మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్**

**- జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరు**

**అమరావతి, అక్టోబర్23( వెలుతురు):**

దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీస్తున్నారు తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## కిస్సా...కుర్సీకా

**అదిలాబాద్, అక్టోబర్23( వెలుతురు):**

నిర్మ ల్ జిల్లాలో చేతి పగ్గాలను చేజిక్కించుకునేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ



జిల్లా కమిటీల ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈనెల 25 లోపు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో డిసిసి అధ్యక్షులు నియామకానికి క్షేత్రస్థాయిలో కసరత్తు పూర్తి కావ డంతో ఎంపికపై ఆసక్తి నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రాజకీయ చైతన్య ఉన్న నిర్మల్ జిల్లాలో అధ్యక్ష పదవికి పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడం అందులో సీనియర్ నేతల ఉండడంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న అంశంపై జిల్లా కాంగ్రెస్లో తీవ్రంగా చర్చ జరుగుతుంది.ప్రస్తుతం నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కే శ్రీహరిరావు డిసిసి అధ్యక్షు నిగా రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసిసి అధ్యక్ష పదవి చేపట్టిన శ్రీహరి రావు కాంగ్రెస్ జిల్లా బాధితు లను కూడా నిర్వర్తిస్తూ వస్తున్నారు. కర్ణాటక చెందిన మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అజయ్‌సింగ్ నిర్మల్ ఖానాపూర్ ముథోల్ నియోజకవర్గం బ్లాక్ స్థాయి సమావేశాలు నిర్వహించి బీసీసీ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ నిర్వహించారుఅఖిలభారత కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షు లు ఎంపిక విషయంలో ఈసారి పారదర్శకత పద్ధతిలో ఎంపికకు శ్రీకారం చుట్టింది. రాజకీయ ప్రాబల్యం ఉన్న నేతలకు కాకుండా ప్రజలతో సంబంధాలు ఉండి పార్టీ కార్యక్రమాలు నిర్వహించి ఈ నాయకుడిని అయినా డీసీసీ అధ్యక్షులు ఎంపిక చేసుకోవచ్చని సూచించింది. నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి కోసం మొత్తం 20 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు తో పాటు సీనియర్ నాయకులైన పత్తిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అల్లూరి కృష్ణవేని, దశరథం రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జున్ మత్ అలీ, అనుముల భాస్కర్, ముడుసు సత్యనారాయణ, గంగారెడ్డి, ఆనందరావు పటేల్, రాజుర సత్యం తదితర సీనియర్ నాయకులతో పాటు జూనియర్ నాయకులు కూడా ఉన్నారు. డిసిసి అధ్యక్షులు ఎన్నికలు పేర్ల కసరత్తు పూర్తి అయి ముగ్గురు పేర్లను ఢిల్లీకి పంపినట్టు ప్రచారం జరుగుతుంది ఇందులో అయితే డిసిసి డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, గ్రంథాలయ చైర్మన్ అర్జుమత్ అలీ, సీనియర్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పేర్లు ఉన్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఐదు సంవత్సరాలుగా పనిచేసే ఉం డాలని ఒకరికి ఒక పదవి ఇవ్వాలని ప్రజల అభిప్రాయం మీదకి ఎంపిక బాధితులు చేపట్టాలని రాజకీయ




లాబింగ్లకు దూరంగా ఉంటూ జిల్లాలో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేయాలని రాష్ట్ర పరిశీలకులను ఆదేశించింది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 15 మందిపైగా 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి అధికంగా ఉన్నారు.ఇందులో కాంగ్రెస్ పార్టీలో గ్రంథాలయ చైర్మన్ అర్జుమాత్ అలీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు దశర థం రాజేశ్వర్ బైంసాకు చెందిన మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పార్టీలతో పాటు మరో నలుగురు ఉంటారని పార్టీ నేత లు చెప్తున్నారు. అయితే జిల్లాలో రాజకీయ చైతన్యం అందర్నీ కలుపుకుపోయే నేతలు ప్రజలతో ఉన్న సంబంధాలను దృష్టిలో పెట్టుకొని డిసిసి అధ్యక్షుని ఎంపిక నిర్వహించే విధంగా కసరత్తు జరుగుతుంది.

డిసిసి అధ్యక్షుని ఎంపికకు తన పేరు కూడా పరిశీలిం చాలని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి కూడా దరఖాస్తు చేసుకున్నారు. నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి చేపట్టేందుకు జిల్లాలోని ముఖ్య నేతలంతా కూడా తమ రాజకీయ పలుకుబడితో ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం చేసిన కార్యక్రమాలు రాజకీయ ప్రాబల్యం సీనియర్ నేత రాజకీయ అనుభవం తదితర అంశాలను వివరిస్తూ డిసిసి అధ్యక్ష పదవిని తమకే కేటాయించాలని రాష్ట్ర అధిష్టానం పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలో నిర్మల్ ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాలు ఉండగా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య గ్రూపు వివరాలు చాప కింద నీరుల ఉండడంవల్ల డిసిసి అధ్యక్షులు ఎంపిక విషయంలో తమవారికి అవకాశం ఇవ్వాలని ఎవరికి వారి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

పార్టీ కార్యక్రమంలో మాత్రం డిసిసి పదవి ఎవరికి ఇచ్చిన కలిసి పని చేస్తామని చెప్తూనే క్షేత్రస్థాయిలో మాత్రం తమ వర్గానికి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబడుతున్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షుని ఎంపికపై తర్జన భర్జన జరుగుతుంది ఏదేమైనా నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్షుని ఎంపిక పార్టీకి పెను సవాలుగా నిలవనున్నట్టు రాజకీయ చర్చ జరుగుతుంది.నిర్మల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా డీసీసీ అధ్యక్ష పదవిని ఓసి సామాజిక వర్గానికి కేటాయిస్తున్నందున ఈసారి బీసీలకు కేటాయించాలని బీసీ నేతలు పట్టుబడుతున్నారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమా ర్‌గౌడ్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతు న్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు ఎంపికలు కూడా బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ నేతలు కోరినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక సమీకరణల నేపథ్యంలో డిసిసి అధ్యక్షుని ఎంపిక ముడిపై ఉన్నందున రాష్ట్ర అధిష్టానం ఏ జిల్లాలో ఏ సామాజిక వర్గానికి కేటాయించాలని తీవ్రంగా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని మాజీ మంత్రులైన వేణుగోపాలచారి ఏ ఇంద్రకరణ్‌రెడ్డి, గడ్డం వినోద్ కుమార్ ప్రస్తుత మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా తీసుకొని డిసిసి అధ్యక్షుని ఎంపిక చేసే విధంగా పార్టీ చర్యలు తీసుకుంటుంది. ఇప్పటివరకు నిర్మల్ జిల్లా లో డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి పోవడానికి ఇతర వర్గాల ఆధిపత్యమేనని ఈసారి తమకు తప్పకుండా అవకాశం కల్పిస్తారని బీసీ నేతలు ఎదురుచూస్తున్నారు

# టీచర్లకు టెన్షన్..

**హైదరాబాద్, అక్టోబర్23( వెలుతురు):**



ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత తప్పనిసరి చేసింది ఎన్‌సీటీఈ. దీనిపై సుప్రీం కోర్టుకు వెళ్లగా అత్యున్నత న్యాయస్థానం కూడా నిర్ణీత గడువులోగా టెట్ అర్హత సాధించాలని స్పష్టం చేసింది. టెట్ లేనివారికి పదోన్నతులు, ఇంక్రిమెంట్ల విషయంలో ప్రాధాన్యం ఇవ్వొద్దని పేర్కొంది. అయితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విధుల్లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలన్న వినతిని ఎన్‌సీటీఈ తాజాగా పూర్తిగా తిరస్కరించింది. గతంలో ఎంపికైన ఉపాధ్యాయులకు కొంత వెసులుబాటు ఇవ్వాలని సంఘాలు, టీచర్లు రాసిన పత్రాలను తోసిపుచ్చింది.ఇటీవల సుప్రీం కోర్టు తీసుకున్న కీలక నిర్ణయం ప్రకారం, ఏ ప్రభుత్వ టీచర్ అయితే 5 ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశాడో, అలాంటి ప్రతీ ఒక్కరూ రెండు సంవత్సరాల వ్యవధిలో టెట్ అనివార్యంగా ఉత్తీర్ణత సాధించాల్సిందే. ఇది ఇటీవల 2017లో పార్లమెంట్‌లో దిద్దుబాటు చేసిన నిబంధనలకు అనుగుణంగా తీసుకున్న తీర్పు కావడం గమనార్హం. సుప్రీం ధర్మాసనం చెప్పిన తీర్పును 2017లో పార్లమెంట్ చేసిన తీర్మానాన్నే ఆధారంగా చూపారు. అయితే, టీచర్లు తమ నియామకాలు అంతకు ముందు జరిగాయని, కొత్త నిబంధనల ప్రభావం అందరికీ వర్తించకూడదని అభ్యర్థించినా, ఆ వాదనలను ఎన్‌సీటీఈ పరిగణనలోకి తీసుకోలేదు.టెట్ అభ్యర్థన విషయంలో వచ్చిన వినతులను ఎన్‌సీటీఈ తిరస్కరించడంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఇప్పటికే విధుల్లో ఉన్నవారు కూడా టెట్ ఉత్తీర్ణత కీలకంగా మారడంతో, ఉద్యోగ భద్రతపై అనేక మంది ఆందోళన చెందుతున్నారు. తాజా నిర్ణయానికి కొంతకాలపాటు గరిష్ఠ గడువు ఇచ్చినా, పరీక్ష పాస్ అయేంత వరకు ఒత్తిడి తొలగదు.నూతన విధానాల అమలులో నాన్%-%టెట్ టీచర్లకు ఇక వెసులుబాటు లేకుండా మారింది. ఎన్నాళ్లుగా డ్యూటీలో ఉన్నా టెట్ అర్హత తప్పదు. విద్యారంగంలో నాణ్యతను పెంపొందించేందుకు తీసుకుంటున్న ఈ మార్గం కొంతమందికి సవాళ్లను, మరికొంతమందికి నూతన అవకాశం కావచ్చు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా కకావికలం

**హైదరాబాద్, అక్టోబర్23( వెలుతురు):**

మంత్రుల మధ్య సయోధ్య లేదు. చివరికి సాటి మంత్రిని మరో మంత్రి దున్నపోతు అని అనడానికి కూడా వెనుకాడడం లేదు. ఇది వివాదానికి కారణమైంది.. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. మధ్యలోకి కుండా సురేఖ కుమార్తె సుస్మిత రావడంతో ఆ వివాదం మారింత పెరిగింది. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కల్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరికి ఆ వివాదం తాత్కాలికంగా ముగిసినప్పటికీ పార్టీకి విపరీతమైన డ్యామేజ్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ముసలం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించిన బీటెక్ వంశీ అలియాస్ వంశీ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేస్తున్నందుకు గల కారణాలను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాను తాము కష్టపడి నిలబెట్టుకున్నామని.. కానీ చూస్తుండగానే అది కూలిపోతోందని.. దానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కారణమని వంశీ తన పోస్టులో పేర్కొన్నారు. గుండె బరువెక్కి ఆవేదనతో రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు.. పార్లమెంట్ ఎన్నికల వరకు సోషల్ మీడియాలో ఎటువంటి సమస్య లేదని.. తమ పూర్తి స్వేచ్ఛతో పని చేశామని.. ఎప్పుడైతే ప్రైవేట్ వ్యక్తులు సోషల్ మీడియాలోకి వచ్చారో.. అప్పుడే పరిస్థితులు మారిపోయాయని వంశీ పేర్కొన్నారు. సోషల్ మీడియా పై ఎటువంటి అవగాహన లేని వ్యక్తులను తీసుకొచ్చారని.. వారంతా కూడా కష్టపడి పని చేసిన తన లాంటి వారిని అవమానానికి గురి చేశారని వంశీ తన లేఖలో ప్రస్తావించారు. ఉద్యోగాలు మానేసి.. పార్టీ కోసం కష్టపడిన సోషల్ మీడియా కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని కోరితే.. వివిధ కారణాలను చెబుతూ దాటవేశారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉంటే ఉండండి.. పోతే పొండి అంటూ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయని వంశీ పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ.. ఇప్పటికీ తమను మభ్య పెడుతూనే ఉన్నారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియాలో తనకు మాత్రమే కాదని.. అందరికీ ఇలాంటి పరిస్థితే ఎదురవుతోందని వంశీ వివరించారు."ఇతర విభాగాల



చైర్మన్ల ను మార్చినట్టే.. సోషల్ మీడియా చైర్మెన్ కూడా మారితే పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నించాం. ఇదే విషయాన్ని రాష్ట్రంలో ఉన్న సోషల్ మీడియా వారియర్స్ అందరికీ చెప్పుకుంటూ వచ్చాం.. మీ కార్యాలయంలో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులకు పార్టీ పదవులు ఇచ్చారంటే పార్టీలో మీకెంత పవర్ ఉందో ఊహించగలం. కానీ ఆ పవర్ ను పనిచేసిన కార్యకర్తల కోసం ఉపయోగించి ఉంటే ఒకరైన బాగుపడేవారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించారు. 10 సంవత్సరాలు గులాబీ పార్టీ ప్రభుత్వ ఫలాలు పొంది.. పదవులు అనుభవించిన వారికి.. కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం కృషి చేసిన వారికి పదవులు ఇవ్వడం దేనికి.. ఇది పార్టీలో అంతర్గత సమస్యలను తెచ్చిపెడుతుంది కదా.. చివరిగా నేను చెప్పేది ఒకటే విషయం.. పార్టీ అనేది కార్యకర్తల సమూహం. వారికి గౌరవం ఇవ్వాలి. కార్యకర్తలను ఉద్యోగులుగా మార్చుకోవాలి అను చూడడం దారుణం. పార్టీని చెప్పుచేతల్లో ఉంచాలనుకోవడం పార్టీ విధానాలకు పూర్తి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అంటే స్మార్ట్ ఫోన్లు, లాప్టాప్ లు మాత్రమే కాదు. అంతకుమించిన శ్రమ ఉంటుంది. పార్టీ ఏజెండాను 365 రోజులు ప్రజలకు చేరవేసిన చరిత్ర మాది. అటువంటి వేలాదిమంది కార్యకర్తలకు కృషి చేస్తే మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఈ రాజీనామా వెనుక ఎవరి బలవంతం లేదు. పూర్తిగా నా వ్యక్తిగతం. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తగా మాత్రమే పనిచేస్తాను. నా రాజీనామాతోనైనా పార్టీ నాయకత్వం మారాలి. పార్టీలో పని చేసే సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయం చేయాలని" వంశీ ఆ పోస్టులో పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు

**హైదరాబాద్, అక్టోబర్23( వెలుతురు):**

దేశంలోని మెట్రో నగరాలు ఒక్కో రంగంలో కీలక హబ్‌లుగా ఉన్నాయి. బెంగళూరు ఐటీ, పరిశోధనాభివృద్ధికి, ముంబై బీఎఫ్ఎస్ఐకి, హైదరాబాద్ ఫార్మా, ఐటీ, కృత్రిమ మేధస్సుకు, పుణె ఇంజనీరింగ్‌కు, ఢిల్లీ, ఎన్‌సీఆర్ ఈ కామర్స్, చెన్నై తయారీ రంగాలకు కేంద్రాలుగా ఉన్నాయి. ఖర్చును ఆదా చేసే కేంద్రాల నుంచి ఆవిష్కరణ, విలువ ఆధారిత సేవలకు వ్యూహాత్మక కేంద్రాలుగా అవి రూపాంతరం చెందుతున్నాయి. జీసీసీలు అనేవి బహుళ జాతి సంస్థల ఆఫ్‌షోర్ యూనిట్లు. ఇవి ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలను ఏకీకృతం చేసి కేంద్రాలు. దేశంలో కృత్రిమ మేధస్సు(ఏఐ), మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో వృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయి. భారత్‌లో జీసీసీల ఏర్పాటుకు అమెరికాకు చెందిన కంపెనీలే ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నాయి. 2021 నుంచి ఇండియాలో జరిగిన జీసీసీ లీజులలో యూఎస్ కంపెనీల వాటా ఏకంగా 70 శాతంగా ఉందంటే డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు, గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజాలు ఈ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. ఇతర దేశాల్లోని ప్రతిభావంతుల సేవలను, కార్యనిర్వహణ సామర్థ్యాన్ని తక్కువ ఖర్చుతో ఉపయోగించుకోవడానికి ఎంఎన్‌సీ కంపెనీలు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేస్తాయి. వాటినే గ్లో బల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ)గా పిలుస్తారు. ఆ కంపెనీలు తమ వ్యాపార వృద్ధికి ఈ కేంద్రాలలోని మానవ, సాంకేతిక వనరులను వినియోగించుకొంటాయి. హైదరాబాద్ కేంద్రం గా నడిచే జీసీసీలు దేశవ్యాప్తంగా స్టార్టప్ కల్చర్‌కు దశ, దిశను చూపుతున్నట్టు నిపుణులు చెప్తున్నారు. దేశంలో జీసీసీల లిస్టులో చూస్తే బెంగళూరు అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత మూడో స్థానంలో ఉన్న చెన్నై కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఫార్మా, బయోటెక్ రంగాల్లో కార్యకలాపాలు సాగించే కంపెనీలకు హైదరాబాద్ మొదటి ఎంపికగా నిలుస్తుందని రిపోర్టుల్లో తెలిసింది.ప్రపంచ దిగ్గజ కంపెనీలు తమ గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను (GCC) హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి క్యూకట్టాయి. జీసీసీలను ఆకర్షించడంలో 'సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా'గా పిలిచే బెంగళూరును తోసిరాజని హైదరాబాద్ ముందువరుసలో నిలిచిందంటే కేసీఆర్ ప్రభుత్వం వేసిన అప్పటి 'ఐటీ' పునాదులేనని చెప్పకతప్పదు. గ్లోబల్ టెక్ కంపెనీలను ఏర్పాటు చేయడమే కాదు సుశిక్షితుల్కైన ఉద్యోగులను కూడా అందిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షించడంలో హైదరాబాద్ దేశానికే దిక్సూచీగా నిలిచింది. అందుకే గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల(జీసీసీ)కు కేంద్ర బిందువుగా హైదరాబాద్ మారింది. దేశవ్యాప్తంగా రెండు వేల జీసీసీ ఎకో సిస్టమ్‌లుండగా.. హైదరాబాద్‌లోనే 355 జీసీసీలున్నాయి. దేశంలో కొత్తగా ప్రారంభించే ప్రతీ 100 జీసీసీల్లో 18 సెంటర్లు హైదరాబాద్‌లోనే కొలువుదీరుతున్నాయి. తద్వారా దేశంలో అత్యధికంగా జీసీసీ సెంటర్లు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో నిలిచింది. హైదరాబాద్‌లోని మొత్తం జీసీసీల్లో 3 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వచ్చే ఐదు నుంచి ఏడేండ్ల కాలంలో 35-40 శాతం కొత్త జీసీసీలు మన దేశంలో ప్రారంభం కానున్నట్టు నివేదికలు చెప్తున్నాయి. వాటన్నింటికీ గమ్యస్థానం హైదరాబాద్ కాబోతున్నట్టు పారిశ్రామిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఐటీ, రీసెర్చ్, ఫైనాన్స్, కస్టమర్ సేవల కోసం ఎంఎన్‌సీలు హైదరాబాద్‌లో ఇప్పటికే వందలాది జీసీసీలను ఏర్పాటు చేశాయి.టెక్ కంపెనీలు కూడా తమ వ్యాపార విస్తరణకోసం జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)లు ఏర్పాటు చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం 100 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్లు అంటే భారత దేశ కరెన్సీలో సుమారు రూ.860 కోట్ల నుంచి రూ.8600 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న మధ్య స్థాయి టెక్ కంపెనీలు ఏర్పాటు చేస్తోన్న జీసీసీ కేంద్రాలను మధ్య స్థాయి మార్కెట్ జీసీసీలుగా చెబుతారు. ఈ జీజీసీలు టెక్నాలజీ పరిశ్రమ విస్తరణలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నట్లు నాస్కామ్- జిన్నోవా రిపోర్ట్ తెలిపింది. అందులో చాలా కంపెనీలు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని జిసిసి సెంటర్లను ప్రారంభించాయి. మధ్య స్థాయి టెక్ కంపెనీల జీసీసీల్లో హైదరాబాద్ నగరం జోరు కనబరుస్తోంది. భాగ్యనగరంతో పాటు బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సీఆర్, చెన్నై నగరాల్లో జీసీసీ కేంద్రాలు అధికంగా ఏర్పాటవుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేస్తున్న జీసీసీల్లో 74 శాతం మేర ఈ నగరాలకే వస్తున్నాయని ఓ నివేదిక తెలిపింది. బెంగళూరు, హైదరాబాద్ నగరాల్లో టెక్నాలజీ నిపుణుల లభ్యత అధికంగా ఉంటుంది. టాలెంట్ హాట్‌స్పాట్లుగా ఈ రెండు నగరాలు మారుతున్నాయి. ఈ క్రమంలో కొత్త జీసీసీ కేంద్రాలను ఈ రెండు నగరాలు ఎక్కువగా ఆకర్షించగలగుతున్నట్లు రిపోర్ట్ తెలిపింది. టెక్నికల్ నాలెడ్జ్ గల మానవ వనరుల లభ్యత అధికంగా ఉండడం, బలమైన అంకుర సంస్థల వ్యవస్థ, అందుకు ప్రభుత్వ మద్దతు.. భారత్ వైపు ఆ సంస్థలు చూసేందుకు కీలకమైన అంశాలుగా తెలుస్తోంది. ఇన్ని సౌలభ్యాలు ఉన్నందునే బహుళ జాతి కంపెనీలు కొత్త జీసీసీలను భారత్‌లో అధికంగా స్థాపిస్తున్నాయని అంటున్నారు.జీసీసీలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ఇటీవల హైదరాబాద్ కేంద్రం గా నాసామ్ జీసీసీ కాన్‌క్లేవ్-2022ను సైతం నిర్వహించింది. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ చాలా అనుకూలంగా ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం. ఇతర నగరాలతో పోల్చితే ఇక్కడున్న మౌలిక సదుపాయాలు అసమానమైనవిగా పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నుంచైనా, నగరంలోని ఏద్కైనా ప్రధాన ప్రాంతాల నుంచైనా.. ఐటీ కారిడార్‌లోని గమ్యస్థానానికి గంటలోపు చేరుకో వచ్చు. దీనికితోడు నగరంలో 69 కిలోమీటర్ల మెట్రో రైలు కనెక్టివిటీ ఉన్నది. ఫ్లై ఓవర్ల నిర్మాణాల వల్ల ట్రాఫిక్ కు పెద్దగా ఇబ్బంది లేదు. ఇవన్నీ గమనించే పెద్ద పెద్ద సంస్థలు తమ జీసిసి ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయి. ఇక భద్రతపరంగా నగరంలో సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ కూడా ఉన్నది. ఇది ఐటీ కారిడార్‌లలో కంపెనీలకు భద్రత, ప్రత్యేకంగా మహిళల రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ కోసం పనిచేస్తున్నది. పోలీసు శాఖ-ఐటీ పరిశ్రమల మధ్య దీన్ని ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులే జాతీయ, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షిస్తున్నాయిఅమెరికాకు చెందిన మెక్‌డొనాల్డ్స్ సంస్థ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రం (జీసీసీ) ఏర్పాటు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పెట్టుబడుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. జీసీసీ విభాగం చైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెస్కితోపాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండియా హెడ్ దేశాంత కైలా ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. 2000 మంది ఉద్యోగులతో మెక్‌డొనాల్డ్స్ ఇండియా సంస్థ గ్లోబల్ ఆఫీసును నెలకొల్పనుంది. ఈ కేంద్రాన్ని తమతమ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని పలు రాష్ట్రాలు పోటీపడినప్పటికీ. మెక్‌డొనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంచుకోవటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొంటూ, ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమున్న ఉద్యోగులను నియమించుకు నేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వర్సిటీని స్కిల్ జోన్‌గా ఉపయోగించుకొని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్‌లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్‌లెట్లలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అమెరికాకు చెందిన ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ హెచ్‌సిఏ హెల్త్‌కేర్.. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఒక భారీ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ను ప్రారంభించింది. సత్వా నాలెడ్జ పార్క్‌లో 4,00,000 చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకున్న ఈ సంస్థ



2026 నాటికి 3,000 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భారీ విస్తరణ హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ, లైఫ్ సైన్సెస్ జిసిసిలకు ఒక ముఖ్య కేంద్రంగా నిలబెడుతోంది. ఇప్పటికే యునైటెడ్ హెల్త్ గ్రూప్, నోవార్టిస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. హెచ్ సి ఎ హెల్త్‌కేర్ రాకతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ జీవశాస్త్ర రంగంలో తన ప్రాధాన్యతను మరింత బలపరుచుకుంటోందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. దేశంలోని తొలి హెల్త్‌కేర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హెచ్‌సిఏ హెల్త్ కేర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాల కేంద్రంగా గుర్తింపు పొందిందని, ఇప్పుడు ఆరోగ్యరంగంలో కూడా ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంటోందని అన్నారు. హాస్పిటాలిటీ రంగంలో ప్రారంభించిన జీసీసీ తరువాత.. హెల్త్‌కేర్‌లో ఇలాంటిది మొదటిసారిగా హైదరాబాద్‌లో ఏర్పడటం గర్వకారణమని పేర్కొన్నారు.హెచ్ సి ఎ హెల్త్‌కేర్ వంటి అంతర్జాతీయ సంస్థ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఈ క్రమంలో సంస్థల సహకారాన్ని స్వాగతిస్తామని తెలిపారు. హైదరాబాద్ భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య సేవల ప్రధాన కేంద్రంగా ఎదుగుతుందనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు.హైటెక్ సిటీలోని సత్వా నాలెడ్జ పార్క్‌లో ఏర్పాటైన ఈ కేంద్రం అమెరికా, యూకేలోని 192 ఆసుపత్రులు, 2500కిపైగా క్లినిక్స్‌కి సంబంధిత కార్యకలాపాలను నిర్వహించనుంది. సుమారు 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేసిన ఈ జీసీసీపై రూ.650 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ వెల్లడిరచారు. . హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ మాట్లాడుతూ.. ఈ కేంద్రం ద్వారా ఆరోగ్య సేవలు మరింత విస్తృతం కావడంతో పాటు, నాణ్యత కూడా పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, లైఫ్‌సైన్సెస్ బోర్డు ఛైర్మన్ శక్తి నాగప్పన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.నూతన ఆవిష్కరణలకు ప్రపంచ గమ్య స్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిర పర్చుకుంటోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. హైటెక్ సిటీలోని సత్వ నాలెడ్జ్ పార్కులో ఎవర్‌నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్థ కేంద్రాన్ని(జిసిసి) ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. మొదటి దశలో ఎవర్ నార్త్ 1,000 మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఆధునిక కేంద్రం హైదరాబాద్‌లోని నిపుణుల సామర్థ్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యరంగంలో ఐటీ వినియోగాన్ని మరింత విస్తృతపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ, అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్, లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని ఆయన వివరించారు. సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోంది. 75,000 మంది ఉద్యోగులు, 30కి పైగా దేశాల్లో 18.6 కోట్ల వినియోగదారులతో, ఆరోగ్య సేవల రంగంలో నూతన ఆవిష్కరణలకు, ఇంటెలిజెన్స్‌కు దోహదం చేస్తోందని శ్రీధర్ బాబు వెల్లడిరచారు. ఎవర్ నార్త్ జిసిసి కేంద్రం 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు నిర్వహించడం వల్ల పరోక్షంగా కూడా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న పెట్టుబడుల నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను(జీసీసీ) ఏర్పాటు చేస్తోంది. ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినప్పుడు ఈ విషయం తెలియజేశారు. ఈ ఏడాది చివరికల్లా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ వెల్లడిరచింది. వచ్చే నాలుగేళ్లలో దాంట్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఇన్నోవేషన్ హబ్‌గా పని చేసే ఈ కేంద్రంలో.. కృత్రిమ మేధ, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ రంగాలకు చెందిన ఇంజనీర్లను సత్వరమే నియమించుకోవాలని యోచిస్తోంది. కాగా.. సీఎంను కలిసిన వాన్‌గార్డ్ ప్రతినిధుల బృందంలో ఆ సంస్థ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేశ్ నటరాజన్ ఉన్నారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభ అందుబాటులో ఉందని.. ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం కూడా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలు కూడా బాగున్నాయని సలీం రాంజీ ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. వాన్‌గార్డ్ సంస్థ హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. జీసీసీ ఏర్పాటుకు.. ప్రభుత్వం తరఫున తగిన సహకారాన్ని అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, నిర్మాణ, ఆపరేషన్స్ (ఏఈసీ/ఓ) రంగానికి సేవలందిస్తున్న జర్మనీ కంపెనీ నెమెచెక్ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) ఏర్పాటు చేసింది. ఆధునిక జీవనంలో బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో భవన సమాచార నిర్వహణ (బీఏఎం) వ్యవస్థ ప్రాధాన్యత పెరిగిందని, ఆయా సంస్థలకు తాము బీఏఎం సాఫ్ట్‌వేర్ అందిస్తామని నెమెచెక్ గ్రూప్ చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ పండిత తెలిపారుఅతిపెద్ద స్పోర్ట్స్ బెట్టింగ్, గేమింగ్ గ్రూపు అతిపెద్ద సంస్థల్లో ఒకటైన ఎంటైన్ సంస్థ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ప్రారంభించింది. 2 వేల సీటింగ్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు సంబంధించి కార్యకలాపాలు సాగనున్నాయి. ఈ నూతన సెంటర్‌లో 3,400 మంది ప్రతిభ కలిగిన ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా 3,400 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని కంపెనీ ఎండీ అంథిల్ అన్నజగన్ చెప్పారు. తమ అంతర్జాతీయ కస్టమర్లకు అవసరమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, టెక్నాలజీ సేవల్లో 85 శాతం ఈ జీసీసీ నుంచే అందిస్తామన్నారు. ఎంటైన్ గ్రూప్ ఇప్పటి వరకు మన దేశం నుంచి ఐవీ పేరుతో కార్యకలాపాలు నిర్వహించింది. మారిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత అనుబంధ సంస్థ పేరును కూడా ఎంటైన్ ఇండియాగా మార్చినట్టు అన్నజగన్ చెప్పారు.అమెరికాకు చెందిన టెక్నాలజీ సంస్థ మోడ్‌మెడ్ హైదరాబాద్‌లో తన తొలి గ్లోబల్ కెపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ప్రారంభించింది. మెడికల్ స్పెషాల్టీ సేవలను అన్నింటిని ఒక్కతాటిపైకి తేవడంలో భాగంగా 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను ప్రారంభించినట్లు కంపెనీ కో-ఫౌండర్, సీఈవో డానియల్ కేన్ తెలిపారు.జపాన్ కేంద్రంగా పనిచేసే ప్రముఖ బీమా కంపెనీ డైచీ లైఫ్ గ్రూప్ కూడా హైదరాబాద్ కు వచ్చింది. ఫ్రాన్స్‌కు చెందిన ఐటీ, కన్సల్టెన్సీ దిగ్గజం క్యాప్‌జెమినీ.. డైచీ లైఫ్ గ్రూప్ కోసం బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీఓటీ) పద్దతిలో జిసిసి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. దీనికి సంబంధించి రెండు సంస్థల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అంతర్జాతీయంగా తన సేవల డిజిటల్ మార్పునకు ఈ జీసీసీ ఉపయోగపడుతుందని డైచీ లైఫ్ భావిస్తోంది. తన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధ (ఏఐ), డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ సేవల విస్తృతికి ఈ జీసీసీ నుంచి పనిచేసే ఐటీ, వృత్తి నిపుణులు దోహదం చేస్తారని భావిస్తున్నట్టు డైచీ లైఫ్ తెలిపింది. డైచీ లైఫ్‌కు జపాన్ వెలుపల ఇదే తొలి కేంద్రం. ప్రారంభంలో ఈ జీసీసీ కేంద్రం సేవలు జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు మాత్రమే పరిమితం. మార్కెట్ అవకాశాలు, డిమాండ్‌ను బట్టి హైదరాబాద్ జీసీసీ సేవలను ఇతర దేశాలకు విస్తరిస్తామని డైచీ లైఫ్ తెలిపింది. జీసీసీల ద్వారా భిన్నమైన అంతర్గత సామర్థ్యాలు పెంచుకోవాలన్న లక్ష్యానికి క్యాప్‌జెమినీతో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం దోహదం చేస్తుందని డైచీ లైఫ్ గ్రూప్ సీఈఓ, ప్రెసిడెంట్ టెట్సుయ కికుట ఒక ప్రకటనలో తెలిపారు. టెక్నాలజీ, నవకల్పనల మేళవింపు ద్వారా ఖాతాదారులు ఆశించిన దానికంటే ఎక్కువ సంతృప్తిని ఈ జీసీసీ ద్వారా అందిస్తామని క్యాప్‌జెమినీ సీఈఓ ఐమాన్ ఇజ్జత్ తెలిపారు.ప్రపంచంలోని ప్రముఖ స్పోర్ట్స్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన డిఎజడ్ఎన్ హైదరాబాద్‌లో తన మొట్టమొదటి స్పోర్ట్స్ టెక్నాలజీ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. స్పోర్ట్స్ టెక్ రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా సంస్థగా పేరొందిన డిఎజడ్ఎన్ దేశంలో తన మొదటి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను హైదరాబాద్‌లో ప్రారంభించడం విశేషం. సంస్థ ప్రతినిధులు సందీప్ టికూ, వీర్ దామరాజు, గోమతి శంకర్, ప్రవీణ్ మార్ల తదితరుల సమక్షంలో జీసీసీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. డిఎజడ్ఎన్ అతిపెద్ద గ్లోబల్ ఆపరేషన్స్ హబ్‌గా ఈ జీసీసీ మారనుంది. 2026 చివరి నాటికి సుమారు 3,000 మంది నిపుణులను నియమించనుంది. రాబోయే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో.. హైదరాబాద్ కేంద్రంగా భారత్‌లో విస్తరణకు తొలిఅడుగు వేసింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో ఇంజినీరింగ్, ఉత్పత్తి ఆవిష్కరణలను విస్తరించడం.. ఆధునాతన ఏఐ, రియల్‌టైమ్ ఎనలటిక్స్ ప్లాట్‌ఫారాలను నిర్మించడం.. నైపుణ్య, పరిశోధనల్లో ఉపాధి అవకాశాలను కల్పించడం.. విద్యాసంస్థలతో భాగస్వామ్యమవడం తదితర కార్యక్రమాల ద్వారా స్పోర్ట్స్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ జీసీసీ తోడ్పాటును అందిస్తుందన్నారు.హైదరాబాద్ గ్లోబల్ సిటీ అని.. పరిశ్రమలు పెట్టే వారికి తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తోందని అన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకురావడంతో ఫార్మా హబ్‌గా మారిందన్నారు. హైదరాబాద్‌లో అనేక దిగ్గజ ఫార్మా కంపెనీలు ఉన్నాయన్నారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య



**అమరావతి, అక్టోబర్23 ( వెలుతురు):**
కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

**అమరావతి, అక్టోబర్23 ( వెలుతురు):**
సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

## దీపావళి వారి వెలుగులు తీసేసింది

**- వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు**



**న్యూఢిల్లీ, అక్టోబర్23 ( వెలుతురు):**
జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. నేటి రోజుల్లో దీపావళి రోజు బాణాసంచా కాల్చడం పతాక స్థాయికి చేరింది. కొత్త కొత్త బాణాసంచా వీధుల్లో అందుబాటులోకి రావడంతో పిల్లలతో సహా పెద్దలు కూడా వాటిని కొనుగోలు చేసి కాల్చుతున్నారు. తాజాగా బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. గన్ కాల్చేటప్పుడు.. గొట్టంలో పెట్టి గురి చూసి కాల్చుతారు. అలాగే చిన్నపిల్లలు కూడా కాల్చుతుండగా రసాయనాలు పేలి కళ్లపై పడ్డాయి . కేవలం రూ. 150-200 ఖర్చుతో తయారయ్యే కాల్షియం కార్బైడ్ తుపాకీ, పిల్లల జీవితాల్లో అంధకారం సృష్టించింది. కళ్ళకు గాయాలు కావడంతో పిల్లలందరిని ఆసుపత్రులకు తరలించారు. అయితే కొందరు పెద్దలు కూడా ఈ తుపాకిని పేల్చి తమ ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు. ఆసుపత్రులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు 125 మందికి పైగా ఈ పేలుడు బారిన పడ్డారు. ఈ గ్యాస్ లైటర్, ప్లాస్టిక్ పైపు, సులభంగా దొరికే కాల్షియం కార్బైడ్‌తో ఈ బొమ్మ తుపాకిని తయారు చేస్తారు. పైపులో ఉన్న కార్బైడ్ నీటితో కలిసినప్పుడు ఆసిటైలిన్ వాయువు ఉత్పత్తి అవుతుంది. ఆ సమయంలో చిన్న చిమ్మటి చిమ్మరుతో భారీ పేలుడు సంభవిస్తుంది. పైపు పగిలిపోతే ప్లాస్టిక్ ముక్కలు కళ్లలోకి, ముఖంపైకి దూసుకెళ్లి తీవ్రమైన గాయాలు కలిగిస్తాయి. చాలా సార్లు పిల్లలు ఆసక్తిగా పైపులోకి చూడగానే పేలుడు జరిగి కళ్లకు, ముఖానికి, కార్నియాకు గాయాలయ్యాయి. భోపాల్ ఆసుపత్రుల నివేదికల ప్రకారం, వందకు పైగా బాధితుల్లో 20-30 శాతం మందికి తీవ్రమైన డ్యామేజ్ అయిందని పేర్కొంది. కొందరికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని.. కొంతమందికి కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

## సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్



**న్యూఢిల్లీ, అక్టోబర్23 ( వెలుతురు):**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తుంది. అలాంటి వేళలో సైతం విపక్ష కూటమి మహాగఠ్‌బంధన్‌లో సీట్ల సర్దుబాటు ఒక్క కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మీడియా కథనాల ద్వారా వెల్లడి అవుతోంది. సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు ఆ కథనాల సారాంశం. దీనిపై ఈ రోజు అంటే.. గురువారం సాయంత్రం మహాగఠ్‌బంధన్‌లోని పార్టీలన్నీ కలిసి ప్రకటిస్తాయని సమాచారం. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి రెండు దశల్లో.. అంటే నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. సీపీఐ 9, సీపీఐ (ఎం) 4 స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపింది. మరో ఎనిమిది స్థానాల్లో మాత్రం ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు.. ఎవరికి వారు తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అంటే మహాగఠ్‌బంధన్‌లోని పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొందని దీనిని బట్ట అర్థమవుతుంది. అయితే ఈ కూటమిలో చీలక ఏర్పడిందంటూ ఇప్పటికే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

## పదవీ విరమణ వెతలు



**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**
రిటైర్ ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రభుత్వ తీరుతో వారు కంట కన్నీరు పెడుతున్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందక.. వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాపాయ స్థితిలో కొందరు కొట్టుమిట్టాడుతుంటే.. మరికొందరేమో బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఇంట్లో ఎదిగిన బిడ్డ పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు.ఉద్యోగ విరమణ పొందాక జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్ల నుంచి.. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టు తిరిగితే పనికావడంలేదు. పైగా ఫైల్ క్లియర్ చేయాలంటే వచ్చే మొత్తంలో 10 నుంచి 20 శాతం వరకు తమకివ్వాలని అధికారులు అడుగుతున్నారని పెన్షనర్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పలుమార్లు సమీక్ష చేసినా వారి పరిస్థితి మార దంలేదు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడు తున్నారు. ఇటీవల నల్లగొండ జిల్లాలో తనకు రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో మనోవేదనతో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంటినుంచి వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.కే కొండయ్య అనే మరో ఉపాధ్యాయుడు 'ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ను. ఎప్పుడు చనిపోతానో తెలియదు. ఆరోగ్యం విషమించింది. కడసారైనా తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చూసే భాగ్యం కలిగించం' డని ప్రభుత్వానికి మొరపెట్టుకొని ఇటీవల చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసింది.ముప్పు ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. కేసీఆర్ పెంచి న ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమయ్యాయి.అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు. ఇప్పటివరకు 8,672 మంది రిటైర య్యారు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 10 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్లు వరకు ప్రభుత్వం విడుదలచేయాల్సి ఉంది.సాధారణంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగు లు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నింటినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం నెలలు గడుస్తున్నా పెన్షనర్లకు ఆ సొమ్మును ఇవ్వడంలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. ఆర్థిక భారంతో రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే అప్పట్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్లే లేవు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. 2024లోనే 7,995 మంది రిటైరయ్యారు.ఈ ఏడాది 9,630మంది అవుతా రు, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పద వీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం సొమ్ములు చెల్లించడం లేదు. ఉద్యోగుల క్యాడర్ (స్థాయి)ను బట్టి ఇలా ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.30 లక్షలు, అత్యధికంగా రూ.80 లక్షలు రావల్సి ఉంది.ఇందులో జీపీఎఫ్ కిం ద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ.12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.16 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ.7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ.5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ.20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చల నేపథ్యంలో.. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ డబ్బులు గత నెలలో కొంత మొత్తంలో మంజూరు చేశారు.రిటైరైన ఉద్యోగులు) పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఇందుకు యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. రిటైరైన పెన్షనర్లకు ఉద్యో గ విరమణ తర్వాత చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరుకు సన్నద్ధమవుతున్నారు. బెనిఫిట్స్ అన్నీ విడుదల చేయా లని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరానున్నారు. ధర్నా చౌక్ వేదికగా నిరసన తెలపాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.పెండింగ్‌లోని బిల్లులన్నీ ఒకేసారి విడుదల చేయాలని అల్టిమేటం జారీచేసింది. నవంబర్ 10లోపు పెన్షనరీ బెనిఫిట్స్ జీపీఎఫ్, జీఎల్ఐ, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డెడ్‌లైన్ జారీచేసింది. లేకుంటే నవంబర్ 17న పెన్షనర్ల కుటుంబ సభ్యులతో కలిసి 33 సంఘాలతో జేఏసీ భారీ ధర్నాను ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో చేపట్టబోతోంది. ప్రభుత్వానికి నేడో రేపో జేఏసీ నోటీసులను అందించనుంది.బిల్లులు అందక కొంత మంది ఉద్యోగు లు, హెచ్ఎంలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. దీనిపై విచారిస్తున్న హైకోర్టు నాలుగు , ఆరు వారాలు గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన సం దర్భాలు ఉన్నాయి. బెనిఫిట్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలిస్తున్నా, కొందరు అధికారులు చెల్లించ బడంలేదు. విడుదల చేయాలంటే 10 నుంచి 20 శాతం కమీషన్లు అడుగుతున్నట్లు విమర్శలున్నాయి. ఇచ్చేవారి బిల్లులను చకచక క్లియర్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. కమిషన్లు అడిగేవారు కూడా ఒకనాడు పదవీ విర మణ పొందాల్సిందే కదా.. అని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రికి... పదవీ గండం..?



**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. కొన్ని మీడియాలు ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నాయి. రేవంత్ రెడ్డి అంటే గిట్టని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని బాహాటంగానే చెబుతున్నారు. మల్లికార్జున ఖర్గే తనను పరామర్శించడానికి వెళ్లిన కాంగ్రెస్ నేతలతో ఈ వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వచ్చాయి. అయితే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఇటువంటి వ్యాఖ్యలు పార్టీ నేతలు ముందు మల్లికార్జున ఖర్గే చ్చేరా? అన్న అనుమానం లేకపోలేదు. ఎందుకంటే జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉంటూ నేతలతో ముఖ్యమంత్రి పనితీరును తప్పుపట్టే విధంగా మాట్లాడటం అసాధ్యమన్నది రేవంత్ రెడ్డి వర్గీయుల వాదననిజానికి రేవంత్ రెడ్డిపై పార్టీ హైకమాండ్ కు నిజంగా అసంతృప్తి ఉంటే ఆయనను ఏదో ఒక వంకతో పదవి నుంచి తప్పించే వారు. అంతే తప్ప కాంగ్రెస్ నేతలతో ఆయన పనితీరును తప్పుపట్టే పనిని ఏ పార్టీ నాయకత్వం చేయదన్నది వాస్తవం. నిజానికి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చినప్పుడు కూడా రెండు సార్లు అధికారంలోకి రాలేదు. 2014 లో కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేకపోయింది. నిజంగా ప్రజలకు కేసీఆర్ పై గురి కుదిరి ఉంటే 2014 ఎన్నికల్లో విజయంతో సరిపెట్టేవారు. రెండోసారి కూడా ఆయనకే పట్టం కట్టారంటే కాంగ్రెస్ నేతల పట్ల సరైన నమ్మకం లేకపోవడమే. అంతేకాకుండా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రజలను కూడా ఆ రెండు ఎన్నికల్లో ఆకట్టులేకపోయిందని రేవంత్ వర్గీయులు అంటున్నారు. 2023 ఎన్నికలకు ముందు పీసీసీ చీఫ్ పదవి దక్కించుకున్న తర్వాత రేవంత్ రెడ్డి జనంలోకి వెళ్లడమే కాకుండా పార్టీని గెలుపు దిశగా తీసుకు వచ్చారంటున్నారు. కేసీఆర్ మాటలకు ధీటుగా రేవంత్ రెడ్డి ప్రసంగం కూడా ప్రజలను ఆకట్టుకోవడం గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక కారణమన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు కూడా బాగా పనిచేయడం వల్లనే కాంగ్రెస్ గెలుపు సాధ్యమయింది. ఈ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ని తప్పించి మరొకరిని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టే సాహసం కాంగ్రెస్ హైకమాండ్ చేసే అవకాశం లేదు. నిధులు లేకపోయినా ఇచ్చిన హామీలను అమలు చేశారని, ముఖ్యమంత్రిపై పార్టీలో వ్యతిరేకత లేదన్నది వారుచెబుతున్న మాట. మొత్తం మీద తప్పుడు ప్రచారం చేయవద్దంటూ రేవంత్ రెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు.

## పాపం.. మాధవీలత...



**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**
గత ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ప్రధానంగా మీడియాలో హైదరాబాద్ నుంచి పోటీ చేసిన మాధవి లత గురించి చర్చ జరిగింది. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ ఓవైసీ మీద ఆమె పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా వినూత్నమైన విధానంలో ప్రచారం చేశారు. పైగా మాధవి లతకు సొంతంగా ఒక ఆసుపత్రి కూడా ఉంది. సమాజంలో పలుకుబడి కూడా విపరీతంగా ఉంది. అటువంటి మహిళను హైదరాబాద్ ఓటర్లు గెలిపించుకుంటారని అందరూ అనుకున్నారు. స్వయంగా హోంశాఖ మంత్రి అమిత్ షాను కూడా మాధవి లత గురించి ప్రస్తావించారు. వాస్తవానికి ఎన్నికల్లో ఫలితం బిజెపికి అనుకూలంగా వస్తుందనుకుంటే.. మాధవి లత ఊహించని విధంగా హైదరాబాద్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. దీంతో ఆమె ఒక్కసారిగా షాక్ అయ్యారు.ఓటమి తర్వాత కొంతకాలం పాటు ఆమె పెద్దగా కనిపించలేదు. ఇటీవల కాలంలో తన ఆసుపత్రిలో తగ్గించిన ఫీజుల గురించి ఆమె ఒక వీడియోలో మాట్లాడారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ శాసనసభకు ఉప ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి తరఫున ఆమె ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను వెళ్లి నేరుగా కలుస్తున్నారు. ఈ క్రమంలో బిజెపికి ఓటు వేయాలని.. హైదరాబాద్ నగర రూపురేఖలు బిజెపి ద్వారానే మారుతాయి అని ఓటర్లను కోరుతున్నారు. ఆమె రాజకీయ నాయకురాలు కాబట్టి.. పైగా బీజేపీలో ఉన్నారు కాబట్టి ఎన్నికల్లో అలా ప్రచారం చేయడం సర్వసాధారణం. అయితే మాధవి లత సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. మీడియాలో కూడా ప్రముఖంగా కనిపిస్తారు కాబట్టి.. ఆమె గురించి సహజంగానే ప్రజల్లో ఆసక్తి ఉంటుంది. పైగా స్వయంగా ఆమె ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆమెతో మాట్లాడేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆమెను కొంతమంది ఓటర్లు టార్గెట్ చేయడమే ఇక్కడ అసలైన విషాదం.మాధవి లత ప్రచారానికి వెళ్తున్న సమయంలో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. మోడీ మా ఖాతాలో డబ్బులు వేస్తానని చెప్పారని.. కానీ ఇంతవరకు వేయలేదని ఓటర్లు ఆమెను ప్రశ్నిస్తే.. వివిధ పథకాల ద్వారా మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయి కదా అని మాధవి లత సమాధానం చెప్పారు. అయితే ఆ పథకాలు తమదాకా రావడంలేదని ఓటర్లు అన్నారు. క్రితం ఎన్నికల్లో మీకే ఓటు వేశామని మెజారిటీ ఓటర్లు మాధవి లతతో చెప్పారు. దానికి ఆమె ఏ గుర్తుకు ఓటు వేశారని అడిగితే.. కారు గుర్తు అని చెప్పారు. కారు గుర్తు తమది కాదని.. తమది కమలం అని చెబితే.. ఏ గుర్తుకు ఓటు వేసినా పెద్దగా ప్రయోజనం లేదని ఓటర్లు పెదవి విరిచారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి అభివృద్ధి చేశారని.. మీరు ఏం చేస్తారో చెబితే ఓటు వేస్తామని ప్రజలు మాధవి లతను ప్రశ్నించారు. దానికి ఆమె ఆలోచించుకుని చెబుతామని అన్నారు. అలాంటప్పుడు మీరు మా వద్దకు ఎందుకు వచ్చారని కొంతమంది ఓటర్లు ప్రశ్నించారు. దీంతో ఆమె వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. వేగంగా వచ్చేశారు.

## దిగొస్తున్న బంగారం ధర



**ముంబై, అక్టోబర్23 ( వెలుతురు):**
భగ్గున మండిన బంగారం ధరలు.. ఇప్పుడు చల్లబడుతున్నాయి. ఇన్నాళ్లూ ఆకాశమే హద్దుగా పెరుగుతూ పోయిన గోల్డ్ రేట్లు.. కంప్లీట్ యూటర్న్ తీసుకున్నాయి. ఒక్కరోజులో 9వేలు పడిపోవడంతో.. బులియన్ మార్కెట్లో కాస్తంత రిలీఫ్ కనిపిస్తోంది. ఈనెల 16న 24 క్యారెట్ల తులం బంగారం లక్షా 36వేల ధర పలికింది. ఇక లక్షన్నరే టార్గెట్‌గా పసిడి పరుగులు తీస్తుందని అంతా భావించారు కాని.. జరిగింది వేరు. బంగారం రూటు మార్చి దిగొస్తోంది. అమెరికా లెక్కల ప్రకారం ఔన్సు బంగారం 4360 డాలర్లను తాకింది. రెండ్రోజులు అక్కడే చక్కర్లు కొట్టి.. ఒక్కసారిగా టప్ మని పడిపోయింది. రెండు రోజుల్లో 300 డాలర్లు దిగింది. ఇంకా తగ్గుతుందన్న టాక్ ఉంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో బంగారం ధర లక్షా 25వేల 880కి చేరింది. ఇక కిలో వెండి ధర.. లక్షా 74వేల 900కి చేరింది. వెండి ఒకానొక దశలో లక్షా 88వేలకు చేరుకుని.. ఇప్పుడు పదిహేను వేల వరకు దిగివచ్చింది. మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ట్రంప్ పేల్చిన బాంబుతో బంగారం పడిపోతోంది. చైనాతో ఇన్నిరోజులు కయ్యం పెట్టుకున్న ట్రంప్.. ఇప్పుడు ఆ దేశంపై సుంకాలు ఎక్కువ రోజులు కొనసాగవని సంకేతాలు ఇవ్వడంతో బంగారం తగ్గుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాదు.. కొన్ని రోజులుగా పెరుగుతూపోయిన బంగారం మార్కెట్లో.. ప్రాఫిట్ బుకింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదికూడా ఒక కారణమే. గతేడాది ట్రంప్ గెలిచిన దగ్గర్నుంచి పెరుగుతూపోయిన బంగారం ధర.. ఇప్పుడు తగ్గడానికి ముఖ్యమైన కారణమేంటంటే.. అనేక దేశాల్లో యుద్ధవాతావరణ పరిస్థితులు తొలగిపోయి.. సాధారణ పరిస్థితులు నెలకొనడం కూడా ఇంకో కారణం.

https://epaper.velthuru.com

# వెలుతురు

## cinema



# రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ం% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# 25న ది గర్ల్‌ఫ్రెండ్ ట్రైలర్!

ఈ యేడాది రశ్మిక వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ సమ్ థింగ్ స్పెషల్. చిరకాలంగా ప్రేమించుకుంటున్న విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహ నిశ్చితార్థం ఇదే యేడాది జరిగింది. అలానే యేడాది ప్రారంభంలో విడుదలైన 'ఛావా' భారీ విజయాన్ని అందుకుని, రశ్మిక సత్తాను జాతీయ స్థాయిలో మరోసారి నిరూపించింది. అయితే ఆ తర్వాత వచ్చిన 'సికిందర్, కుబేర, థామా' చిత్రాలు ఆశించిన విజయాన్ని అందుకోవడంలో విఫలమయ్యాయి. దాంతో పెద్దంత బజ్ క్రియేట్ చేసిన 'ది గర్ల్ ఫ్రెండ్'పై ఇప్పుడు అందరూ దృష్టి పెట్టారు. కంటెంట్ ప్రధానంగా నటుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన ఈ సినిమా నవంబర్ 7న పాన్ ఇండియా భాషల్లో విడుదల కాబోతోంది. దీనికి ముందు ఈ నెల 25న థియేట్రికల్ ట్రైలర్ రానుంది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింప చేస్తుందని నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్యా కొప్పినీడి చెబుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ స్వరాలు సమకూర్చిన 'ది గర్ల్ ఫ్రెండ్'లోని కొన్ని పాటలు ఇప్పటికే విడుదలై శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి.

# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కల్

టాలీవుడ్ దర్శకుడు మారుతి–గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హార్రర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.



# గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లా అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తున్నాడో ఎలుసా..?

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు. ప్రస్తుతం రాశీ రాసిన కామెంట్స్ చక్కర్లు కొడుతున్నాయి.




# దీపావళి వేడుకల్లోనూ సమంత ఆ వ్యక్తి పక్కనే...



అయితే స్టార్ హీరోయిన్ సమంత పంచుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. దర్శకుడు రాజ్ తో కలిసి సమంత దీపావళి పండగను జరుపుకున్నారు. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. గత కొన్నాళ్లుగా సమంత రాజ్ రిలేషన్ లో ఉన్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సమంత ఇటీవలే నిర్మాతగా మారింది. రీసెంట్ గానే శుభం అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. తెలుగు ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో ఏలింది సమంత.. ఏ స్టార్ హీరో సినిమా చూసినా హీరోయిన్ గా సమంతానే ఉండేది. అయితే గతకొంతకాలంగా సమంత సినిమాలు చేయడం లేదు. మొన్నటివరకు మాయోసైటిస్ తో బాధపడిన సమంత ఇప్పుడు తిరిగి సినిమాల్లో రాణిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మధ్య సమంత మరోసారి రిలేషన్ లో ఉంది అంటూ రకరకాల వార్తలు వస్తున్నాయి. త్వరలో సమంత పెళ్లి చేసుకోబోతుందంటూ వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేటింగ్ చేస్తుందని కొద్దిరోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో రాజ్ నిడిమోరు పాపులర్ అయ్యారు. ఈ మధ్యకాలంలో సమంత, రాజ్ నిడిమోరు కలిసున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇప్పుడు దీవాళీ సెలబ్రేషన్ ఫోటోలు వైరల్ అవ్వడంతో సామ్, రాజ్ రిలేషన్ పై అభిమానుల అనుమానాలకు మరింత బలం చేకూరింది.

# కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్



బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయాలను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

# కార్తీక మాసం ప్రారంభం

- విశేషంగా శివకేశవ పూజలు
- వ్రతాలు నోములకు ప్రత్యేకం



**తిరుమల,అక్టోబర్23( వెలుతురు):**

హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగలకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు.31న అక్షయ నవమి, జగద్దాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు.నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్? నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

# పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం

- సీపీ సుధీర్‌బాబు



**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిడ్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు ఏ3 కురువ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

# డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**

గోరక్ష సభ్యుడు సోనూసింగ్‌పై బుధవారం జరిగిన కాల్పులను నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేరుకున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరాండం ఇచ్చారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం




**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**

సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్‌డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ–కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

## ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు జారీ




**అమరావతి, అక్టోబర్23 ( వెలుతురు):**

రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# షిర్డీ వెళ్లాలనుకునే వారికి బంపర్ ఆఫర్



**హైదరాబాద్, అక్టోబర్23 ( వెలుతురు):**

హైదరాబాద్ నుంచి షిర్డీ క్షేత్రానికి రోజూ వేలాది మంది సాయిబాబా భక్తులు వెళ్తుంటారు. సాయిబాబా దర్శనం కోసం వెళ్ళే భక్తులు బస్సులు, రైళ్లు, టూరిజం బస్సులు వంటి వాటిని ఎంచుకుంటారు. అయితే చాలా మందికి షిర్డీ వెళ్లాలని ఉన్నా.. ధర తమకు అందుబాటులో లేదు అంటూ భావిస్తారు.. అటువంటి వారి కోసం తాజాగా బంపర్ ఆఫర్ ప్రకటించింది. తక్కువ ధరకే సాయి సన్నిధి ఎక్స్ హైదరబాద్ అనే పేరుతో ప్రత్యేక షిర్డీ టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెలలో ప్రారంభం కానున్న ఈ టూర్ 2 రాత్రులు, 3 రోజులపాటు సాగనుంది. ప్రతి బుధవారం అందుబాటులో ఉండనున్నది. ఈ టూర్ ప్యాకేజీకి లో టికెట్స్ బుక్ చేసుకోవాలనుకునేవారు సూచించిన వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఈ నెల అక్టోబర్ 29 తేదిన కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి (రైలు నెంబర్ 17064) సాయంత్రం 6,40 గంటలకు జర్నీ స్టార్ అవుతుంది. సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్ వంటి స్టేషన్ల మీదుగా ఈ ప్రయాణం సాగుతుంది. బుధవారం రాత్రి అంతా ప్రయాణం చేసి మహారాష్ట్రలోని నాగర్ సోల్ రైల్వే స్టేషన్ కు చేరుకుంటారు. ఇక్కడ అనుంచి షిర్డీకి ప్రత్యేక వాహనం ద్వారా చేరుకుంటారు. రెండో రేజు ఉదయం శిర్డీలోని హెూటల్‌లో చెక్–ఇన్ అవ్వాలి. అల్పాహారం తిని షిర్డీ సాయిబాబా దర్శనం కోసం ఆలయానికి చేరుకోవాలి. సాయంత్రం 5 గంటలకు హెూటల్ చెక్ అవుట్ అయ్యి.. రాత్రి 7.30 గంటల నాగర్ సోల్ రైల్వే స్టేషన్ కు చేరుకోవాలి. రెండో రోజు రాత్రంతా ప్రయాణం చేసి మూడో రోజు ఉదయం 9:45కి కాచిగూడకు చేరుకోవాలి.

# శ్రీకాకుళం జిల్లాల్లో డీఐజీ ఆకస్మిక తనిఖీలు

- వార్షిక తనిఖీల్లోనే భాగమేనని వెల్లడి

**అమరావతి, అక్టోబర్23 ( వెలుతురు):**

వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు. ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

# మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

**న్యూఢిల్లీ, అక్టోబర్23 ( వెలుతురు):**

కూటమి తరఫున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హెూటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రమే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అయితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమర్శలకు ఎక్కుపెట్టింది. తేజస్వి యాదవ్, ఆయన మద్దతుదారులు.. రాహుల్ నాయకత్వాన్ని అవమానించారంటూ వ్యాఖ్యానించింది. తాజా పరిణామాలపై బీజేపీ నేత షెహజాద్ పూనవాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'నిన్నటి వరకూ రాహుల్ గాంధీయే కూటమి ముఖచిత్రంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని స్పష్టమవుతోంది. ఈ కూటమికి గందరగోళం, విభజన, పదవుల కోసం ఆశ తప్ప.. ఒక లక్ష్యం గానీ, దార్శనికత గానీ లేవు' అంటూ ఎద్దేవా చేశారు.

# ముంబైలో అగ్ని ప్రమాదం

**న్యూఢిల్లీ, అక్టోబర్23 ( వెలుతురు):**

దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జోగేశ్వరి వెస్ట్ ఏరియాలోగల జేఎంఎస్ బిజినెస్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. వారిని కిందకు దించేందుకు రెస్క్యూ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com